**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 88 గురువారం, జూన్ 27, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




రెండు నెలల్లో ప్రారంభం..

## రెండేళ్లలో పూర్తి!

ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణంపై
మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

సీఎం ఖరారు చేసిన వెంటనే పనులు ప్రారంభం

రూ.400-500 కోట్లతో నిర్మాణం

2లో

అరవింద్ కేజ్రీవాల్

## అరెస్టు

ఢిల్లీ మద్యం
కుంభకోణంలో అదుపులోకి
తీసుకున్న సీబీఐ

2లో





## ఆర్ఆర్ఆర్ దక్షిణభాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించండి..

హైదరాబాద్-విజయవాడ
హైవేను 6 లేన్లుగా విస్తరించండి

కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీకి
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 26 : రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆ రహదారి నిర్మాణం కోసం ఈ ఏడాది ఎన్‌హెచ్‌ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే.. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్లుగా విస్తరించాలని అభ్యర్థించారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,

(మిగతా 2వ పేజీలో)

## స్పీకర్‌గా బిర్లా..

విపక్ష అభ్యర్థి సురేశ్‌పై విజయం.. మూజువాణి ఓటుతో ఎన్నిక

మోదీ, రాహుల్ అభినందన.. సీటు దాకా తోడ్కొని వెళ్లిన వైనం

విలువలకు పట్టం కడతా: బిర్లా .. సభలో తొలి రోజే వాయిదా పర్వం

ఎమర్జెన్సీని ఖండిస్తూ బిర్లా తీర్మానం.. తీవ్రంగా తప్పుబట్టిన విపక్షాలు



న్యూఢిల్లీ: అనూహ్యమేమీ జరగలేదు. అధికార ఎన్డీఏ పక్ష అభ్యర్థి ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. బుధవారం లోక్‌సభ సమావేశం కాగానే స్పీకర్ పదవికి బిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీర్మానం ప్రవేశపెట్టారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌తో పాటు ఏ పార్టీ కూడా ఓటింగ్ కోసం పట్టుబట్టలేదు. దాంతో మూజువాణి ఓటు ద్వారా విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై బిర్లా విజయం సాధించినట్టు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. స్పీకర్ ఎన్నికపై అధికార, విపక్ష కూటముల మధ్య నెలకొన్న రగడకు ఆ విధంగా తెర పడింది. అనంతరం మోదీ, విపక్ష నేత రాహుల్‌గాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు 61 ఏళ్ల బిర్లాను స్పీకర్ స్థానం వరకు తోడ్కొని వెళ్లారు. పార్టీలకు అతీతంగా సభ్యులంతా

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ అధిష్టానం పిలుపు

::: ఢిల్లీకి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

2లో



2లో

## తెలంగాణలో జూడాల సమ్మె విరమణ

# నన్ను కుప్పంలో లాక్ చేయాలని కుట్ర



2లో

ఓటుకు 5 వేలు పంచారు
కొందరు టీడీపీ నేతలను మభ్యపెట్టారు
అందుకే ఆశించిన మెజారిటీ రాలేదు
పేదరిక నిర్మూలనకు ఇక్కడి నుంచే శ్రీకారం
సింపుల్ ప్రభుత్వం.. సమర్థ పాలన
ఇదే నా సర్కారు విధానం
బలవంతపు జనసమీకరణలు ఉండవు
భారీ కాన్వాయ్ హంగామా ఉండదు: సీఎం



2లో

## ఎట్టకేలకు పిన్నెల్లి అరెస్టు

ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసుల్లో అదుపులోకి
ఎస్పీ కార్యాలయానికి తరలింపు.. 'బెయిల్' పిటిషన్‌ను కోర్టు
కొట్టేసిన వెంటనే రంగంలోకి పోలీసులు.. మొత్తం 14 కేసులు
బెయిల్ పిటిషన్లు కొట్టివేత

# స్పీకర్‌గా బిర్లా..

చప్పట్లతో హర్షధ్వానాలు వెలిబుచ్చారు. అఖిలేశ్ యాదవ్ తదితర విపక్ష సభ్యులంతా ఈ సందర్భంగా బిర్లాను అభినందించారు. విధి నిర్వహణలో ఆయన నిష్పాక్షికంగా వ్యవహరిస్తారని, ప్రజల గొంతుక వినిపించేందుకు విపక్షాలకు తగిన అవకాశాలిస్తారని ఆశాభావం వెలిబుచ్చారు. బలరాం జాఖడ్ అనంతరం ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకుని తిరిగి స్పీకర్‌గా ఎన్నికైన రికార్డును బిర్లా సొంతం చేసుకున్నారు. లోక్‌సభలో ఎన్డీఏ కూటమికి 293, ఇండియా కూటమికి 233 మంది సభ్యుల బలముంది. వయనాడ్ స్థానానికి రాహుల్ రాజీనామాతో సభలో ఒక ఖాళీ ఉంది.

### మోదీ తొలి ప్రసంగం

బిర్లా ఎన్నిక అనంతరం 18వ లోక్‌సభలో మోదీ తొలి ప్రసంగం చేశారు. గత ఐదేళ్లలో సభ హుందాతనాన్ని పరిరక్షించడంలో స్పీకర్‌గా బిర్లా గొప్ప పరిణతి చూపారంటూ ప్రశంసించారు. పలు చరిత్రాత్మక నిర్ణయాలతో లోక్‌సభ చరిత్రలో స్వర్ణయుగానికి సారథ్యం వహించారంటూ కొనియాడారు. కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిన సందర్భాల్లోనూ ఆయన చక్కని సంతులనం పాటించారన్నారు. సభ నిర్వహణలో బిర్లా సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతారని విశ్వాసం వెలిబుచ్చారు. పార్లమెంటేరియన్‌గా ఆయన పనితీరును కొత్త సభ్యులంతా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

### విపక్షాల అభినందనలు

రాహుల్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా 18వ లోక్‌సభ చక్కగా పని చేస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. ఈసారి సభలో విపక్షాల బలం పెరిగిందని గుర్తు చేశారు. వాటికి అందుకు తగ్గట్టుగా ప్రజా సమస్యలు లేవనెత్తేందుకు వీలైనన్ని అవకాశాలు లభించాలన్నారు. ఈ సభలో సభ్యుల సస్పెన్షన్ల వంటి సభ హుందాతనాన్ని తగ్గించే చర్యలుండబోవని అఖిలేశ్ ఆశాభావం వెలిబుచ్చారు. సుదీప్ బంధోపాధ్యాయ (టీఎంసీ), టీఆర్ బాలు (డీఎంకే) తదితరులు మాట్లాడారు.

### నేడు పార్లమెంటు సంయుక్త సమావేశం

గురువారం పార్లమెంటు సంయుక్త సమావేశం జరగనుంది. ఈ సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. మోదీ 3.0 నూతన సర్కారు ప్రాథమ్యాలను ఈ సందర్భంగా ఆమె పార్లమెంటు ముందుంచే అవకాశముంది.



రాజ్యాంగంలోని 87వ ఆర్టికల్ ప్రకారం లోక్‌సభ ఎన్నిక అనంతరం సమావేశాలు ప్రారంభమయ్యాక ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించాల్సి ఉంటుంది. ఇందుకోసం ముర్ము గురువారం ఉదయం రాష్ట్రపతి భవన్ నుంచి గుర్రపు బగ్గీలో సంప్రదాయ పద్ధతిలో పార్లమెంటు ప్రాంగణానికి చేరుకుంటారు. గజద్వారం వద్ద ప్రధానితో పాటు లోక్‌సభ, రాజ్యసభ ప్రిసైడింగ్ అధికారులు స్వాగతం పలుకుతారు. సంప్రదాయ సెంగోల్ చేబూని ముందు నడుస్తూ రాష్ట్రపతిని లోక్‌సభ చాంబర్లోకి తీసుకెళ్తారు.

### మోదీ రాహుల్ కరచాలనం

స్పీకర్‌గా ఎన్నికయ్యాక బిర్లాను పోడియం వద్దకు తీసుకెళ్లే సందర్భంలో లోక్‌సభలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. బిర్లాను అభినందించే క్రమంలో మోదీ, రాహుల్ కరచాలనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు నవ్వుతూ మాట్లాడుకోవడం సభ్యులందరినీ ఆకర్షించింది.

# ఆర్ఆర్ఆర్ దక్షిణభాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించండి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు బుధవారం, ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారుల ప్రకటన, ఇప్పటికే జాతీయ రహదారులుగా ప్రకటించిన మార్గాల పనుల ప్రారంభం తదితర అంశాలపై సుమారు రెండు గంటల పాటు చర్చించారు. సంగారెడ్డి నుంచి నర్సాపూర్–తూప్రాన్–గజ్వేల్–జగదేవ్‌పూర్–భువనగిరి–చౌటుప్పల్ (158.645 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించారని, దాని భూసేకరణకు అయ్యే ఖర్చులో సగభాగాన్ని తమ ప్రభుత్వమే భరిస్తోందని సీఎం గుర్తుచేశారు. చౌటుప్పల్ నుంచి అమన్‌గల్–షాద్‌నగర్–సంగారెడ్డి వరకూ (181.87 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. హైదరాబాద్ (ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ–తొర్రూర్–నెల్లికుదురు–మహబూబాబాద్–ఇల్లెందు– కొత్తగూడెం వరకు రహదారిని (ఎన్‌హెచ్–930పీ) జాతీయ రహదారిగా ప్రకటించారని, ఇందులో కేవలం ఒక ప్యాకేజీ కింద 69 కి.మీ.లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని తెలిపారు. హైదరాబాద్ నుంచి భద్రచలానికి 40 కి.మీ. దూరం తగ్గించే ఈ రహదారిని జైశ్రీరామ్ రోడ్‌గా వరంగల్ సభలో నితిన్ గడ్కరీ పేర్కొన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. ఈ రహదారిలో మిగిలిన మూడు ప్యాకేజీలకు (165 కి.మీ) టెండర్లు పిలిచినందున వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. హైదరాబాద్–విజయవాడ (ఎన్‌హెచ్ 65) రహదారిని 2024 ఏప్రిల్‌లోగా 6 వరుసలుగా విస్తరించాల్సి ఉండగా.. తమకు సరైన ఆదాయం రావడం లేదంటూ కాంట్రాక్ట్ సంస్థ పనులు ప్రారంభించలేదని గడ్కరీకి రేవంత్ తెలియజేశారు.

### ఐకానిక్ బ్రిడ్జ్.. ఎలివేటెడ్ కారిడార్

కల్వకుర్తి నుంచి కొల్లాపూర్–సోమశిల–కరివెన–నంద్యాల (ఎన్‌హెచ్–167కే) మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ. పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని గడ్కరీకి సీఎం రేవంత్ తెలియజేశారు. మిగిలిన 32 కి.మీ.పనులకు, ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నుంచి తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. కల్వకుర్తి–నంద్యాల రహదారి.. హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో ఉన్న రహదారిలో (ఎన్‌హెచ్ 765కే) 67 కిలోమీటర్ వద్ద (కల్వకుర్తి) ప్రారంభమవుతుందని, ఎన్‌హెచ్ 167కే జాతీయ రహదారి పనులు చేపట్టినందున, హైదరాబాద్– కల్వకుర్తి వరకు ఉన్న (ఎన్‌హెచ్ 765కే) రహదారిని రెండు వరుసల నుంచి నాలుగు వరుసలుగా విస్తరించాలని కోరారు. కల్వకుర్తి–కరివెన వరకు జాతీయ రహదారి పూర్తయ్యేలోపు హైదరాబాద్–కల్వకుర్తి రహదారిని 4 వరుసలుగా విస్తరించేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో 62 కిమీ అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉందని, అటవీ అనుమతులు లేక పనులు చేపట్టలేదని తెలిపారు. అమ్రాబాద్ ప్రాంతంలో 4 వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు. మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు మంథని నుంచి ప్రాతినిధ్యం వహించనప్పటికీ ఇప్పటి వరకూ జాతీయ రహదారుల చిత్రంలో మంథనికి చోటు దక్కలేదని.. ఈ నేపథ్యంలో జగిత్యాల–పెద్దపల్లి–మంథని–కాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని, తగిన నిధులు మంజూరు చేయాలని గడ్కరీని సీఎం కోరారు. అలాగే.. తెలంగాణను కర్ణాటక, మహారాష్ట్రను అనుసంధానించే హైదరాబాద్–మన్నెగూడ నాలుగు వరుసల రోడ్డును జాతీయ రహదారిగా (ఎన్‌హెచ్–163) ప్రకటించడంతో భూసేకరణ పూర్తిచేశామని గడ్కరీకి సీఎం వివరించారు. టెండర్లు పిలవడం పూర్తయినా ఎన్జీటీలో కేసు వలన పనులు ప్రారంభం కాలేదని.. ఆ మార్గంలో ఉన్న మర్రి చెట్లను కేంద్ర పర్యావరణ నిబంధనల ప్రకారం ట్రాన్స్‌లోకేషన్ చేసేందుకు ఎన్‌హెచ్ఏఐ అంగీకరించిందని వెల్లడించారు. ఈ మార్గం పనులు ప్రారంభించాలని కోరారు.

### టెండర్లు పిలవాలన్నారు: భట్టి

రాష్ట్రానికి పెద్ద వరంగా మారబోయే ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పూర్తి సమాచారాన్ని కేంద్రమంత్రి గడ్కరీకి అందజేసి.. సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు ఆయన అంగీకరించారని వెల్లడించారు. గడ్కరీతో భేటీ అనంతరం భట్టి , రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు హైదరాబాద్– విజయవాడ రహదారిని 6 లేన్లుగా విస్తర్తించేందుకు టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించినట్టు తెలిపారు. హైదరాబాద్– కల్వకుర్తి రోడ్డు నిర్మాణానికి అంగీకరించారని చెప్పారు. కేంద్రం నుంచి గత ఐదేళ్లలో రోడ్ల నిర్మాణానికి మిగతా రాష్ట్రాల కంటే అతితక్కువ నిధులు తెలంగాణకే వచ్చాయని కోమటిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. రోడ్ల నిర్మాణానికి భూసేకరణ, నిధుల పట్ల కేసీఆర్ సర్కారు నిర్లక్ష్యం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్– విజయవాడ రహదారి నిర్మాణం కోసం జూలైలో టెండర్లు పిలిచి.. రూ.4 వేల కోట్లతో రెండేళ్లలో రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయనున్నట్లు తెలిపారు.

### సీఎం రేవంత్ చేసిన అభ్యర్థనలు

సేతు బంధన్ స్కీం కింద 2023–24లో రాష్ట్రప్రభుత్వం సమర్పించిన 12 ఆర్వోబీలు, ఆర్‌యూబీలను వెంటనే మంజూరు చేయాలి. జగిత్యాల–కాటారం (130 కి.మీ.), దిండి–నల్గొండ (100 కి.మీ.), భువనగిరి–చిట్యాల (44 కి.మీ), చౌటుప్పల్–సంగారెడ్డి (182 కి.మీ), మరికల్–రామసముద్రం (63 కి.మీ.), వనపర్తి–మంత్రాలయం (110 కి.మీ.), మన్నెగూడ–బీదర్ (134 కి.మీ.), కరీంనగర్–పిట్లం (165 కి.మీ.), ఎర్రవెల్లి క్రాస్ రోడ్–రాయచూర్ (67 కి.మీ.), కొత్తపల్లి–దుద్దెడ (75 కి.మీ.), సారపాక–ఏటూరు నాగారం (93 కి.మీ.), దుద్దెడ–రాయగిరి క్రాస్ రోడ్ (63 కి.మీ.), జగ్గయ్యపేట–కొత్తగూడెం (100 కి.మీ.), సిరిసిల్ల–కోరట్ల (65 కి.మీ.), భూత్పూర్–సిరిగిరిపాడు (166 కి.మీ.), కరీంనగర్–రాయపట్నం (60 కి.మీ.) మొత్తం 1617 కి.మీ. రోడ్లను జాతీయ రహదారులను అప్‌గ్రేడ్ చేయాలి.

# అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు

## ఢిల్లీ మద్యం కుంభకోణంలో అదుపులోకి తీసుకున్న సీబీఐ

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయి తీహార్ సెంట్రల్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్‌ను సీబీఐ బుధవారం అదుపులోకి తీసుకుంది. సీబీఐ అధికారులు తొలుత ఆయనను జైలు నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి అమితాబ్ రావత్ ఎదుట ప్రవేశపెట్టారు. మద్యం కుంభకోణం కేసులో అవినీతి వ్యవహారాలపై విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను ఐదు రోజులపాటు తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ విజ్ఞాపన సమర్పించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ తన వాదనను కోర్టుకు తెలియజేశారు. మద్యం కుంభకోణంతో తనకు సంబంధం లేదని, తాను అమాయకుడినని పేర్కొన్నారు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు, ఆమ్ ఆద్మీ పార్టీకి ఈ కేసుతో సంబంధం లేదని, ఎలాంటి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్‌కు సిసోడియాను బాధ్యుడిని చేస్తూ తాను సీబీఐకి స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని, అందులో ఎంతమాత్రం నిజం లేదని అన్నారు. సిసోడియాకు గానీ, ఇతరులను గానీ వ్యతిరేకంగా తాను సేట్‌ట్‌మెంట్ ఇవ్వలేదన్నారు.

### అరెస్టు ఇప్పుడే ఎందుకంటే..

తాము నిజాలు మాత్రమే బహిర్గతం చేస్తున్నామని, మీడియాకు ఎలాంటి లీకులు ఇవ్వడం లేదని సీబీఐ తరఫు న్యాయవాది స్పష్టం చేశారు. మద్యం కుంభకోణం వెనుక పెద్ద కుట్ర ఉందని, పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారిందని, ఈ కేసులో కేజ్రీవాల్‌ను ప్రశ్నించి మరిన్ని నిజాలు రాబట్టాల్సి ఉందని తమ విజ్ఞాపనలో సీబీఐ పేర్కొంది. కేజ్రీవాల్‌ను ఇప్పుడే అరెస్టు చేయాలని ఎందుకు భావిస్తున్నారని న్యాయమూర్తి ప్రశ్నించగా, ఇన్నాళ్లూ సార్వత్రిక ఎన్నికలు జరగడంతో వేచి చూశామని, ఎన్నికలు ముగియడంతో అరెస్టు చేసి, విచారణ కొనసాగించాలని నిర్ణయించినట్లు సీబీఐ తరఫు న్యాయవాది బదులిచ్చారు. నూతన మద్యం విధానంలో భాగంగా ఢిల్లీలో మద్యం దుకాణాలను ప్రైవేట్ వ్యాపారులకు అప్పగించాలని



అప్పటి ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సిఫార్సు చేసినట్లు కేజ్రీవాల్ సేట్‌ట్‌మెంట్ ఇచ్చారని తెలిపారు. అయితే, ఈ వాదనను న్యాయమూర్తి తోసిపుచ్చారు. అనంతరం కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి, మూడు రోజులపాటు కస్టడీలో ఉంచి విచారించేందుకు సీబీఐకి రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి అమితాబ్ రావత్ అనుమతి ఇచ్చారు.

### బయటకు రాకుండా కుట్రలు: సునీతా

తన భర్త అరవింద్ కేజ్రీవాల్‌ను జైలు నుంచి బయటకు రానివ్వకుండా మొత్తం వ్యవస్థ కుట్రలు సాగిస్తోందని ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ మండిపడ్డారు. దేశంలో చట్టం అమల్లో లేదని, కేవలం నియంతృత్వం రాజ్యమేలుతోందని ఆరోపించారు.

### సుప్రీంకోర్టులో పిటిషన్ ఉపసంహరణ

రెగ్యులర్ బెయిల్‌పై మధ్యంతర స్టే విధిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు కేజ్రీవాల్ తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ బుధవారం సుప్రీంకోర్టుకు తెలియజేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో మరో పిటిషన్ దాఖలు చేస్తామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అధిష్టానం పిలుపు.. ఢిల్లీకి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

హైదరాబాద్: ఇటీవల జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరటంపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం నుంచి ఆయనకు పిలుపు వచ్చింది. కాంగ్రెస్ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి జీవన్‌రెడ్డి బుధవారం ఢిల్లీకి బయలుదేరారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌ను కలిసి వారితో జీవన్ రెడ్డి భేటీ కానున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడం, తనకు సమాచారం లేకుండానే ఇదంతా జరిగిందంటూ టి. జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి రాజీనామాకు సిద్ధపడ్డారు. అటువంటి నిర్ణయం తీసుకోవద్దని ఆయన్ను కాంగ్రెస్ నేతలు, మంత్రులు బుజ్జగించారు. జీవన్‌రెడ్డితో కాంగ్రెస్ హైకమాండ్ సైతం చర్చలు జరుపుతోందని, ఆయనకు మంత్రి పదవి ఆఫర్ చేసినట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో జీవన్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో ఢిల్లీ బయలుదేరటంపై ప్రాధాన్యత సంతరించుకుంది.



## తెలంగాణలో జూడాల సమ్మె విరమణ

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వంతో జూడాల చర్చలు సఫలమయ్యాయి. మంత్రి దామోదర రాజనర్సింహ హామీతో జూడాలు సమ్మె విరమించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, జూడాలతో తాను రెండు సార్లు చర్చించానని తెలిపారు. వైద్య శాఖలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. 8లో ఆరు డిమాండ్లకు మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. కాగా, అంతకుముందు తెలంగాణ ప్రభుత్వం రెండు జీవోలను జారీ చేసింది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల జూడాల వసతిగృహాల నిర్మాణానికి జీవో విడుదల చేసింది. కాకతీయ వైద్య కళాశాలలో రహదారుల పునరుద్ధరణకు నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేసింది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులతో పాటు కాకతీయ వర్సిటీకి రూ.204.85 కోట్లు కేటాయించింది. ఉస్మానియా వసతి భవనాలు, రోడ్లకు రూ.121.90 కోట్లు, గాంధీ ఆసుపత్రికి రూ.79.50 కోట్లు, కాకతీయ యూనివర్శిటీలో సీసీ రోడ్లకు రూ.2.75 కోట్లు మంజూరు చేసింది.

## నన్ను కుప్పంలో లాక్ చేయాలని కుట్ర

కుప్పం, జూన్ 26 : 'రాష్ట్రంలో మరెక్కడా నేను దృష్టి పెట్టకుండా కుప్పంలోనే నన్ను లాక్ చేసేందుకు కుట్ర పన్నారు. అందుకే ఇక్కడ ఓటుకు రూ.5 వేలు పంచారు. కొంతమంది టీడీపీ నాయకులను మభ్య పెట్టారు. అయినా పట్టించుకోకుండా రాష్ట్రమంతటా తిరిగాను. అందుకే కుప్పంలో ఆశించిన మెజారిటీ రాలేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సొంత నియోజకవర్గం కుప్పంలో ఆయన రెండ్రోజుల పర్యటన బుధవారం ముగిసింది. ఉదయం అర్‌అండ్‌బీ అతిథిగృహంలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. తర్వాత నియోజకవర్గంలోని అధికారులతో, టీడీపీ శ్రేణులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుంచే శ్రీకారం చుడతాను. సింపుల్ గవర్నమెంట్.. సమర్థ ప్రభుత్వం (ఎఫెక్టివ్ గవర్నెన్స్) నా విధానం. దీనికి అనుగుణంగా అధికారులు పనిచేయాలి. గత ప్రభుత్వ పాలనకు, ఇప్పటికి చాలా వ్యత్యాసం ఉంటుంది. అధికారులు ఫిజికల్‌గా, వర్చువల్‌గా పనిచేసేందుకు సిద్ధపడండి. బలవంతపు జనసమీకరణతో పెద్ద సమావేశాలు, భారీ కాన్వాయ్ హంగామా ఈ ప్రభుత్వంలో ఉండవు. సాయంత్రం 6 తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు చెప్పాను. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి. ఇక్కడ రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు కనిపించకూడదు. రాజకీయ ప్రోద్బలంతో గత ప్రభుత్వ హయాంలో పెట్టిన కేసులను ఎత్తేయండి. గత ఐదేళ్లలో కొందరు అధికారులు మనసు చంపుకొని పనిచేశారు. మరికొందరు వైసీపీ నేతలకు సహకరించారు. నా సొంత నియోజకవర్గానికి రాకుండా నన్ను అడ్డుకున్నారు. నాపైనా హత్యాయత్నం కేసు పెట్టారు' అని గుర్తుచేశారు.

## ఎట్టకేలకు పిన్నెల్లి అరెస్టు

### ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసుల్లో అదుపులోకి



నరసరావుపేట, జూన్ 26 : మాచర్లలో రాజకీయ అరాచకాలకు కేరాఫ‌గా మారిన వైసీపీ మాజీ శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆట ఎట్టకేలకు కట్టింది. ఈవీఎం ధ్వంసం, సీఐపై దాడి, టీడీపీ ఏజెంట్లపై దౌర్జన్యానికి పాల్పడిన కేసుల్లో నరసరావుపేటలో బుధవారం ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో ఆయన వేసిన పిటిషన్లు బుధవారం తిరస్కరణకు గురయ్యాయి. ఆ వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. మధ్యాహ్నం 3.47 గంటల సమయంలో పిన్నెల్లిని అదుపులోకి తీసుకుని ఎస్పీ కార్యాలయానికి తరలించారు. అరెస్టు వార్తను ఎస్పీ మల్లికాగార్గ్ రాత్రి 7 గంటల సమయంలో ధ్రువీకరించారు. ఆయనను వైద్య పరీక్షల నిమిత్తం ఎస్పీ కార్యాలయం నుంచి నరసరావుపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి 8 గంటల సమయంలో తరలించారు. అనంతరం 9.13 గంటలకు ఆస్పత్రి నుంచి ఎస్పీ కార్యాలయానికి తిరిగి తీసుకొచ్చారు. మాచర్ల నియోజకవర్గంలో కేసులు నమోదు కావడంతో ఆయనను మాచర్ల కోర్టులో హాజరు పరచాలని పోలీసులు నిర్ణయించారు. రాత్రి 10 గంటల సమయంలో ఎస్పీ కార్యాలయం నుంచి పిన్నెల్లిని మాచర్ల కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. పోలింగ్ రోజు, ఆ తర్వాత మొత్తం పిన్నెల్లిపై 14 కేసులు నమోదయ్యాయి. వీటిలో మూడు హత్యాయత్నం కేసులు ఉన్నాయి. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేస్తున్న సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చింది కాబట్టి పిన్నెల్లిపై పోలీసులు అరెస్టు చేయగలిగారు. అదే గనుక ఈ దృశ్యాలు బయటకు రాకుంటే పిన్నెల్లి చేసిన సవాలక్ష పాపాల్లాగే ఈ నిజం కూడా సమాధి అయిపోయేదే. ఎన్నికలు జరిగిన మే 13వ తేదీన కేపీ గూడెం, రాయవరం పోలింగ్ బూత్‌లపై దాడులు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న టీడీపీ ఏజెంట్లపై హత్యాయత్నం చేశారు. టీడీపీ పోలింగ్ ఏజెంట్ రేఖ్యానాయక్‌పై పిన్నెల్లి అనుచరులు హత్యాయత్నం చేశారు. ఓటర్లను పోలింగ్ కేంద్రం నుంచి తరిమికొట్టారు. పిన్నెల్లి నేతృత్వంలో వైసీపీ గూండాలు పోలింగ్ కేంద్రాన్ని ముట్టడించారు. దీనిపై టీడీపీ నేతలు... అప్పుడే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పట్టించుకోలేదు. తమపైనే ఫిర్యాదు చేస్తారా.. అంటూ వైసీపీ గూండాలు మరింతగా రెచ్చిపోయారు. బరిసెలతో మూకుమ్మడి దాడులు చేశారు. ఈ వీడియోలను టీడీపీ నేతలు బయటపెట్టడంతో రాష్ట్రమంతా విస్తుపోయింది. ఈసీ రంగంలోకి దిగి పిన్నెల్లి అరెస్టుకు ఆదేశించింది.





## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన జే ఎస్ ఆర్

పల్లె సతీష్ జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్నాబాద్ జూన్ 26: హుస్నాబాద్ నియోజకవర్గం భీమ దేవర పల్లి మండలం కొప్పుర్ గ్రామంలో ఇటీవల మరణించిన చీకట్ల సురేందర్ గౌడ్,కోదురుపాక కొమురమ్మ గారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గారు పరామర్శించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి,భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. వీరి వెంట ఎంపీటీసీ నాగరాజు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్ది కిషన్ రెడ్డి, రాజేందర్, పవన్, అజయ్, తిరుపతి,వెంకటేష్,నరేష్,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నీట్ పరీక్ష లో పేపర్ లీకు,

## అవకతవకల కారకుల పై చర్యలు తీసుకోవాలి.



జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ జూన్26: 24 లక్షల మంది విద్యార్థుల నీట్ పరీక్ష లో జరిగిన అవకతవకలు, అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న, మోడీ కి ఆదాని, అంబానీల ఆస్తులు కాపాడడానికి ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తు పై లేదని సాహు శనిగరపు అన్నారు , అదే విధంగా , నీట్ పరీక్ష లో జరిగిన పేపర్ లీకు, అవకతవకలు కు కారకుల పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేసి చట్ట రీత్యా చెర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు, సక్రమంగా పరీక్ష నిర్వహించలేని ఎన్ టి ఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నీ రద్దు చేయాలి, కేంద్ర విద్య శాఖ మంత్రి రాజీనామా చేయాలి అని అన్నారు, సాహు శనిగరపు, యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గం.



## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను పరామర్శించిన

## చొప్పదండి మండల టౌన్ కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):మన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి గారు మరణించడం చాలా బాధాకరమైన విషయం. ఈ విషయం తెలిసిన రోజు నుంచి ఆ బాధను జీర్ణించుకోలేకపోతున్న చొప్పదండి టౌన్ మండల కాంగ్రెస్ నాయకులు బుదవారం రోజున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి పరామర్శించడం జరిగినది ఈకార్యక్రమంలో చొప్పదండి మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు సంబోజి సునీల్ మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య కాట్నపెల్లి ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ గుమ్లాపూర్ మాజీ సర్పంచ్ మండల లక్ష్మీ నరసమ్మ లక్ష్మయ్య సంబయ్య పల్లె మాజీ సర్పంచ్ రామకృష్ణ లింగంపల్లి దేవదాస్ కొత్తపెల్లి నవీన్ కర్ణాకర్ వేల్పుల నరసయ్య లింగంపల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు



## కాళోజి వాకర్స్ అసోసియేషన్

## ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రావ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ లో కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో యాంటీ డ్రగ్ ర్యాలీ నిర్వహించడం జరిగినది..ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుండి మథర్ థెరిస్సా విగ్రహం వరకు జరిగిన ఈ ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సమావేశంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహా దారులు మైస శ్రీనివాసులు మాట్లాడుతూ మాదక ద్రవ్యల నియంత్రణ అందరి బాధ్యత అని నేడు మాదక ద్రవ్యల వినియోగం పెరిగి యువత నిర్వీర్యం అవుతుందని, యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజానిదేనని, అనేక నేరాలు సంబవించడానికి మత్తు పదార్థాలే కారణమని, యువసంపద నిర్వీర్యం అయితే భవిష్యత్ సమాజానికే నష్టమని అన్నారు. పోలీస్, అటవీ, విద్య, వైద్య, అబ్కారి శాఖలు సంయుక్తంగా విద్యాసంస్థల్లో, గ్రామాల్లో మత్తు పదా ర్థాలవి నియో గనికి వ్యతిరేకంగా అవెర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్ర మం లో బాధ్యులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి, కున్సో త్ హట్యా నాయక్, విష్ణు వర్ధన్, నాగేశ్వర్ రావు ,రాజన్న, పూజారి వెంకటేశ్వర్లు, పడాల పరమేశ్వర్, దేవుడి మధుసూదన్ రెడ్డి, జగదీ ష్,రాజు, వెంకటేశ్వర్లు, వేముల రవీందర్,శ్రీహరి,భద్రు,భిక్షం,దేవ్సింగ్,సాగర్, కొడెం సీను, వెంకట్, విక్రమ్, యాకయ్య, రాధ కృష్ణ,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో త్వరలో నాలుగు ఫ్లైఓవర్స్ ల నిర్మాణం

### శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి..





దామరచర్ల మండలం.జూన్ 26.(జనసముద్రం న్యూస్):మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రధాన రహదారి అలాగే వై జంక్షన్లు మరియు ప్రధాన కూడళ్లలో అత్యధికంగా జరిగిన ప్రమాదాల విషయమై మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆర్అండ్ బి ఈఎన్ సి,ఎన్ హెచ్ ఏఐ అధికారులు,ఆర్ డిఓ, డి.ఎస్.పి,ఎం ఆర్ఓ,మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర ఉన్నత అధికారులతో ప్రధాన జంక్షన్ లను పరిశీలించిన అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు,వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గత కొన్ని నెలలుగా అధికారులకు సూచనలు చేస్తున్నామన్నారు,అలాగే ఇట్టి విషయమై ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి తెలియపరచగా సానుకూలంగా స్పందించి ప్రమాదాలు జరుగు నాలుగు జంక్షన్ లను గుర్తించారన్నారు,వేములపల్లి క్యాంపు నందు ప్రజలు రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని అక్కడ అండర్ గ్రౌండ్ పాసేజ్ నిర్మాణం చేయాలని నిర్ణయించామని అలాగే మిర్యాలగూడ పట్టణంలోనికి ప్రవేశించే ప్రధాన రహదారి అయిన వై జంక్షన్ వద్ద మరియు నందిపాడు బైపాస్,చింతపల్లి బైపాస్ మరియు ఈదుల గూడ బైపాస్ ల వద్ద ఫ్లైఓవర్ ల నిర్మాణం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు,ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కోరిన వెంటనే స్పందించి మంజూరు చేసినందుకు ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు,అలాగే అతి త్వరలో ఫ్లైఓవర్ ల నిర్మాణం మరియు హైవే పరిధిలో ఉన్న ప్రతి చోట సర్వీస్ రోడ్డు డ్రైనేజీల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు.ఇట్టి సమావేశంలో అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇదేచ్ఛగా పుస్తకాలు అమ్ముతున్న పట్టించుకోని యాదాద్రి డీఈఓ

### ప్రైవేట్ విద్యాసంస్థల కొమ్ముగాస్తున్న డీఈఓ నారాయణరెడ్డి

### పల్లగొర్ల మోదీరాందేవ్



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ వలిగొండ పవిత్రాత్మ ప్రవేట్ స్కూలుకు సంబంధించిన పుస్తకాలు ఏదేచ్ఛగా అమ్ముతుంటే విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థి సంఘం నాయకులు పుస్తకాలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ఫోన్ చేసి చెప్పిన మాకు సంబంధం లేదు అని చెప్పిన యాదాద్రి డీఈఓ నారాయణరెడ్డి ఎంఈఓ శ్రీధర్ జిల్లాలో పూర్తిగా విఫలం అయిపోయిన విద్యావ్యవస్థ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది పిల్లల ప్రాణాలతో చెలగాటలాడుతున్న డీఈఓ నారాయణరెడ్డి పుస్తకాలు పట్టుకొని రూములు చూపించిన పట్టించుకోని డీఈఓ అది పొంగ మాకు సంబంధం లేదు అని బెదిరిస్తున్న డీఈఓ నారాయణరెడ్డి జిల్లాలో విద్యా వ్యవస్థ అసమర్థత వల్ల ప్రైవేటు స్కూలు ఇష్టానుసారంగా బస్ ఫీజ్ అని బుక్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ యూనిఫామ్ ఫీజ్ అని విద్యార్థుల రక్తం తాగుతున్న దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా నిద్రపోయిన యాదాద్రి జిల్లా విద్యా వ్యవస్థ ఆఫీసర్ల నిర్లక్ష్యం వల్ల గత 2 సంవత్సరాల వ్యవధిలో 5 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.ఎంతో మంది తల్లిదండ్రులు ఫీజు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి జిల్లాలో ఉన్నది ప్రవేట్ విద్యాసంస్థలకు కొమ్ముగాస్తున్న యాదాద్రి జిల్లా విద్యావ్యవస్థ ప్రభుత్వం మీద తిరగబడాలని డీఈఓ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించడం లేదు గవర్నమెంట్ ను బదనం చేయాలని చూస్తున్న యాదాద్రి డీఈఓ మీద చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి అధికారి వ్యవస్థను తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు విద్యార్థి తల్లిదండ్రులు ఎస్సీ,ఎస్టీ,బీసీ సంఘాలు.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు సల్ల మనీల్,లింగస్వామి,సరిత,మహేందర్,భాస్కర్,విజయ్,తదితరులు పాల్గొన్నారు.




### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి-ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గోని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని యువత స్పోర్ట్స్ పైన చదువుపైన ద్రుష్టి పెట్టాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే,ఎక్సైజ్ అధికారులు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ఎంపీపీ నరాల నిర్మల పాల్గొన్నారు.




### యధేచ్ఛగా కొనసాగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

### విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి ? SFI జిల్లా కార్యదర్శి లావుడీయ రాజు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.26, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయంలో సహాయ సమాచార అధికారి శ్రావణ్ కి విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని,ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య అనేది అంగట్లో సరుకుగా మారుస్తూ,విద్యను వ్యాపారంగా చేసుకుని ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ అమాయక తల్లిదండ్రులను మోసం చేసి,లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు,ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి,విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి,విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ స్కూళ్లలో నోట్బుక్స్ టై, బెల్ట్ అమ్ముతూ విద్యను వ్యాపారంగా చేస్తున్నారు.ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన,ఇప్పటివరకు ఎలాంటి చొరవ తీసుకోలేదు,ప్రజలు విద్యార్థుల చదువుల కోసం లక్షల ఫీజు కడుతున్నారు,ప్రభుత్వ విద్యారంగంపై తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా పోతుంది,ప్రభుత్వ స్కూల్లో సరిపడా మౌలిక సౌకర్యాలు లేవు,టీచర్లు లేరు,ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి,ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి,విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ప్రైవేటు స్కూల్లో ఫిజులో 25% రాయితీ కల్పిం చాలని, ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లోకదాస్ పవన్,మండల కమిటీ సభ్యులు గౌతమ్,పవన్,దీక్షిత్,వంశీ,అఖిల్ పాల్గొన్నారు.



### నిత్య అవసర వస్తువులు ధరలు

### తగ్గించాలని డిమాండ్ చేస్తున్న సిపిఐ నాయకులు

ఎల్కతుర్తి జూన్ 26 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎల్కతుర్తి బస్టాండ్ సెంటర్లో ధర్నా కార్యక్రమం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్య అసుర వస్తువుల ధరలు కూరగాయలు పప్పులు నూనెలు ఆకాశాన్ని అంటుతున్నాయి పేదవారు వీటిని కొనలేక పోతున్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తండముండయ్య నిమ్మల మనోహర్ మర్రి విజయ్ అంబాల స్వామి సూర విూగిలి మేకల విజయ పాటి సావిత్రి తండ రాధిక పి రాజిరెడ్డి మారేపల్లి తిరుమల గడ్డం సంజీవ్ కొట్టేముక్కల మనోహర్రావు తదితరులు పాల్గొన్నారు





### ఘనంగా బొక్క జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని పడమటిసోమారం గ్రామంలో శ్రీ లింగ బసవేశ్వర స్వామీ ఆలయంలో బీబీనగర్ మండల మాజీ రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,గ్రామ శాఖ అధ్యక్షులు,విద్యార్థి,యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అనిత మేడం సేవలు మరువలేనివి ...కమ్మ గానీ కృష్ణమూర్తి నిరుద్యోగ జిల్లా జేఏసీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26 మహాత్మా జ్యతిరావు పూలే గురుకుల మానుకోట జిల్లా డి సి ఓ మరియు గుమ్మడుర్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ అనిత మేడం మహాత్మా జ్యోతి రావు పూలే గురుకుల ప గుమ్మడుర్ బాలుర విభాగంలో గత మూడు స%శీ%త్సరాలుగా ప్రిన్సిపాల్ గా మరియు డిసిఒ గా భాద్యతలు నిర్వహిస్తున్న అనిత మేడం బదిలీ మరియు ప్రమోషన్ పై వెళ్తున్న అనిత మేడం కి నిరుద్యోగ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంన్ని ఉద్దేశించి కమ్మగానీ కృష్ణమూర్తి మాట్లాడుతూ అనిత మేడం సేవలు మరువలేనివి అని ఎంతో ఓర్పు నేర్పు తో విద్యార్థుల మన్నలను పొందారు అనిత మేడం బదిలీ పై వెళ్ళడం తో విద్యార్ధులు చాల బాధపడుతున్నారని విద్యార్థుల తో మేడం అనుబంధం విడదీయరానిది అని అన్నారు ఇంక ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు హరీష్ స్వప్న రమేష్ సారికరాణి ఉపేందర్ మహేష్ హరిప్రసాద్ పల్లవి శృతి నారాయణ మురళీ తదితరులు పాల్గొన్నారు



## బొక్క జైపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా సహృదయ అనాధ వృద్దులకు అన్నదాన కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల మాజీ రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా యాదాద్రి పరిధిలో ఉన్న సహృదయ అనాథ వృద్ధ అశ్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి సహాకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,ముగ్దుంపల్లి మాజీ ఉపసర్పంచ్ శెట్టి నరేష్ యాదవ్,బిఆర్ఎస్వి నాయకులు పచ్చిమట్ల వంశీ,మట్టి గోపీ గౌడ్,జక్కి నర్సింహ్మా,సిలివేరు సందీప్,బానోత్ నరేష్ నాయక్,ములగరం మల్లేష్,గుంటిమీది మదు,ఆకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరంలో ఏబీవీపీ బంద్

జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి:ఎబివిపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం మండలంలోని పాఠశాలల బంద్ కార్యక్రమాన్ని విజయవంతం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మహేశ్వరం నగర కార్యదర్శి జేమల్ పూర్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ,విద్యా హక్కు చట్టాన్ని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. .ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ ,యూనిఫామ్స్ త్వరగా అందజేయాలి ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ,ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి అని డిమాండ్ చేశారు.. ప్రైవేట్ పాఠశాలల్లో బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్న యజమానులపై వెంటనే చర్యలు తీసుకోవాలి కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దందాన్ని అరికట్టాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం, ఎబివిపి మహేశ్వరం టౌన్ జాయింట్ సెక్రెటరీ రాజేష్ ఏబీవీపీనాయకులు వంశీ, స్వామి, యశ్వత్,, దుర్గా, ప్రవీణ్ ,ధనుష్ ,శ్రీకాంత్, గణేష్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును అందుకున్న మెరుగు పెద్దయ్య

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :26 నేరేడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మెరుగు పెద్దయ్య యాదవ్ గత 30 సంవత్సరాలుగా ఆర్.ఎం.పి గా ఉండి పేద ప్రజలకు వైద్య సేవలు, బాలల హక్కుల పై పోరాటం మరియు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడిగా జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై పోరాటం చేసినందుకుగాను గుర్తించి అనేక రకమైన సామాజిక సేవలు చేసినందుగాను గుర్తించి జూన్ 25 వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్రస్థాయి సమావేశం సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ వారు అందించే అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీద అందుకున్నారు. అవార్డును సెలక్షన్ చేసిన రాష్ట్ర సెలెక్టెడ్ కమిటీ మెంబెర్ సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు .బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సామాజిక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేస్తానని తెలిపారు.

# గంజాయి మత్తులో పడి యువత భవిష్యత్తు కోల్పోకండి.

## గంజాయి లాంటి మత్తుపదర్థాలకు దూరంగా ఉండండి.ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యల వ్యతిరేక దినం సందర్భంగా మహ బూబాబాద్ జిల్లా కేంద్రం లో బైక్ ర్యాలీ, మరియు మానవహారం లో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రజల ఆరోగ్యం, ముఖ్యం గా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తుపదార్థాల నియంత్రణే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు దందాపై ప్రత్యేక నిఘా పెట్టా మన్నారు. .డ్రగ్స్, గంజాయి విక్రేతలు, సరఫరాదారుల సమా చారం సేకరించి వారిపై నిఘా పెట్టాం అన్నారు.. మాద కద్ర వ్యాల వాడ´కంపై మహబూబాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని అన్నారు.డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేస్తూ పట్టుబటిన వారిని అదుపులోకి తీసుకుని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో మార్పు కోసం రిహాబిటేషన్ సెంటర్స్ కు పంపి వారికి కొత్త జీవితం పరిచయం చెసే ప్రయత్నంలో పోలీస్ ముందడుగు వేస్తుందాన్నారు.యువత మత్తు ఉచ్చులో చిక్కుకుని భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచిస్తున్నారు. తల్లిదండ్రులు సైతం ఇంట్లో పిల్లలపై చెడుదారుల్లో వెళ్లకుండా పర్యవేక్షించాలని అన్నారు.. డ్రగ్స్, గంజాయి, గుట్కాలాంటి మత్తుపదార్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న పోలీసులు మాదకద్రవ్యాల రహిత రాష్ట్ర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.. మత్తు విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయిల్ 100 లేదా మీ దగ్గరిలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, డి సి ఆర్ బి వర్టికల్స్ డిఎస్పీ మోహన్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, విజయ ప్రతాప్ గార్లు, సీఐలు, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల నుండి వ్యవసాయ రంగాన్ని రక్షించుకొందాం

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26 మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించటానికి ఉవ్విళ్లూరుతున్నదని,దేశ భవిష్యత్తు కోసం, రైతుకూలీల భద్రత కోసం కార్పొరేట్ శక్తుల బారినుండి వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత రైతుకూలీ సంఘం ( ఏఐకేఎంఎస్ )రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి అన్నారు ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ ను అమరుడు దేశెట్టి రామచంద్రయ్య హాల్ (ముదిరాజ్ సంఘ భవనం)లో మామిడాల బిక్షపతి ప్రారంభించారు.ఆయన తన ప్రారంభోపన్యాసంలో" నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఈదేశ రైతాంగం ఢిల్లీ సరిహద్దులను దిగ్బంధనం చేసి వీరోచిత పోరాటం నిర్వహించి వాటిని వెనక్కు కొట్టారని అన్నారు.ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులపై బహుళజాతి సంస్థలు గుత్తాదిపత్యం సాధించాయని అన్నారు.మార్కెట్ ను సైతం వీరే శాశిస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలు,కల్తీ పురుగు మందుల వలన భూమి సారం కోల్పోవటం,పైర్లకు రకరకాల కొత్త వైరస్ లు సోకి రైతులు దారుణంగా నష్టపోతున్నారని అన్నారు.పాలకుల రైతు వ్యతిరేక విధానాల ఫలితంగా అంపశయ్య పైకి చేరిన వ్యవసాయ రంగాన్ని మొత్తంగా బహుళజాతి సంస్థలకు అప్పచెప్పటానికి మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆయన అన్నారు. వ్యవసాయ రంగం కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి పోతే 140 కోట్ల మంది ప్రజల ఆహారభద్రత ప్రమాదంలో పడుతుందన్నారు.ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటే ప్రమాదం వుందన్నారు.డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం రైతులు పండిస్తున్న అన్నిరకాల పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి వాటికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం వుందన్నారు. కనీస మద్దతు ధర,రైతు రుణవిముక్తి చట్టాలను పార్లమెంటులో పెట్టి ఆమోదింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు.పాలకులు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలైన రుణమాఫీ, పంటల బోనస్,పంటల భీమా పథకాలను వెంటనే అమలు చేయాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలని,పంట పెట్టుబడికోసం బ్యాంకు రుణాలను యిప్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు తాజ్ పాషా, బట్టు నాగేశ్వరరావు, గజ్జి లింగన్నలు జనరల్ కౌన్సిల్ కు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ఈజనరల్ కౌన్సిల్ లో ఏఐకేఎంఎస్ కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఐ( ఎమ్మెల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ,పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బూర్క వెంకటయ్య, జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్, యాదగిరి యుగేందర్, బానోత్ నర్సింహా ప్రసంగించారు. జనరల్ కౌన్సిల్ ప్రారంభానికి ముందుగా ఏఐకేఎంఎస్ సంఘం సీనియర్ నాయకులు కల్లా వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల అమరులైన సంఘం నాయకులు దేశెట్టి రామచంద్రయ్య, సందు వెంకన్న, కసనబోయిన ఐలయ్య తదితరులకు నివాళులర్పించి సంతాపం తెలియ జేశారు.కౌన్సిల్ అనంతరం రైతు రుణమాఫీ తక్షణం అమలుచేసి కొత్త పంట రుణాలను బ్యాంకుల ద్వారా యిప్పించాలని కోరుతూ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు..ఈకార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కొట్టం అంజయ్య, అడ్డూరి వెంకన్న, కొటెం అచ్చన్న,కోడి నర్సయ్య,యడ్ల మల్లయ్య,ముండ్ల రంగారావు, పూనెం లింగ న్నలతో పాటు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్,జిల్లా సహాయ కార్యదర్శి మాధంశెట్టి నాగేశ్వరరావు, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు ఇడంపాక శ్రీశైలం,నేతకాని రాకేష్,బోనగిరి మధు,మాదారపు నాగరాజు, అరుణోదయ జిల్లా కార్యదర్శి చారి హరీష్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య తదితరులు పాల్గొన్నారు..గుజ్జు దేవేందర్ ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి

# దండోరా రజతోత్సవాలు కలపత్రం ఆవిష్కరణ

జన సముద్రంన్యూస్ ఎల్కతూర్తి జూన్26 :హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద దండోరా రజతోత్సవాల కలపత్ర ఆవిష్కరణానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న మాదిగ ఆధ్వర్యంలో కలపత్ర ఆవిష్కరణ జరిగింది.. తేదీ 7 జులై 2024 ఆదివారం రోజు ఉదయం 11 గంటలకు రవీంద్ర భారతి హైదరాబాదులో జరిగే ఎటువంటి దండోరా రజతోత్సవాలకు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సాతూరి వెంకన్న మాదిగ మాట్లాడుతూ చాటింపులకు పెండ్లిలకు చావులకు పరిమితమైన మాదిగ హక్కుల ఉద్యమం మొదలైన నుండి 30 సంవత్సరాల రజతోత్సవాలు జరుపుకుంటున్న నా మాదిగ జాతి ( శబ్దం) నా డప్పుకు ఘనమైనటువంటి రజితోత్సవాలు జరుపుకోవడానికి ప్రతి పల్లె నుండి ఢిల్లీ వరకు 30 పుట్టిన సంబరాలను అంబరాలకు తాకేటట్లుగా ప్రతి మాదిగ ఇంట్లో పండుగ జరగాలి పదునైన ఆరే పంది కత్తి పంప్రాయి గూడెం తోలు మన వృత్తిలో భాగమైన ప్రతి పన్ను ముట్టును జులై 7 తారీకున గుర్తుపెట్టుకుని ఘనంగా సత్కరించుకుందామని పిలుపునిచ్చారు జులై 7 1994 ఈదుముడి గ్రామంలో నుండి మొదలై పల్లె పల్లెకు డప్పు ప్రయాణమై ఏబిసిడి హక్కులు మేమెంతో మాకు అంత వాటా 59 కులాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రావు కల్పించిన రిజర్వేషన్లు సమాన పంపిణీకై సాగిన ఉద్యమంలో ఎస్సీలకు ఏబిసిడిలుగా విభజించాలని ప్రతి ఊరు ఊర దండోరా శబ్దాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కంగుతినేటట్లుగా మాదిగలవైపు చూసేటట్లుగా డప్పుల మూతతో మాదిగల సమూహాన్ని కూడగట్టి ఎస్సీలకు ఏబిసిడిగా చేయాలని ప్రధాన డిమాండ్తో రాష్ట్రంలో ఉమ్మడి రాష్ట్రంలో భారత దేశంలో గొప్ప చారిత్రాత్మక ఉద్యమం నడిపినారని తెలిపారు రవీంద్ర భారతిలో జరిగే సదస్సుకు వెయ్యి డబ్బులతో డప్పు శబ్దాలతో మాదిగ సాంస్కృతిక గీతాలను కళాకారులను



కవులను వివిధ ప్రజా సంఘాలుగా రాజకీయ నాయకులుగా 30 సంవత్సరాలుగా సంఘానికి వెన్నుదన్నుగా నిలిచిన వారే ఉపన్యాసాలు ఇప్పించుకోవడం మాదిగ కల్చర్ టీం తో పాటు చిందు డక్కలి మాస్తి రెల్లి పగిడి పాకి బుడగ జంగాల సంస్కృతిలను వేదికపై ప్రదర్శించుకోవడం జరుగుతుందని కావున ప్రతి మండలానికి పదిమంది చొప్పున హైదరాబాదులో జరిగే రవీంద్రాబాదుకు తరలిరావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలిమేర బాలస్వామి హన్మకొండ జిల్లా కన్వీనర్ గంగారపు సుమన్ హన్మకొండ జిల్లా కార్యదర్శి గంగారపు యశ్వంత్ ఎం ఎం ఎస్ నాయకురాలు ఎంఆర్పిఎస్ నాయకులు చిలుక రాజేష్ బక్కరాజు రేణిగుంట్ల సాంబయ్య కడారి రాజారాం సాతూరి రాజమౌళి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 26 అందరికీ వైద్యం అందుబాటులో ఉండేలా ఆసుపత్రి యాజమాన్యం చొరవ తీసుకోవాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్బుధవారం రోజున మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలో ఆసుపత్రిలో ప్రజలకి అవసమైన అన్ని వ్యాధులకి చికిత్స నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. ఇందులో భాగంగా ఆసుపత్రిలోని మెయిల్ సర్జికల్ వర్డ్ రేడియాలజీ హమ్ క్యాజువాలిటీ డి ఈ ఐ సి డయాలసిస్ ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులలో వివిధ విభాగాలలోని అవుట్ పేషెంట్, ఇన్ పేషేంట్ వార్డులలో, ఆరోగ్య శ్రీ వార్డులలో ఎన్ని బెడ్స్ ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలకు అవసరాలకి



అందుబాటులో అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారుల సిబ్బంది హాజరు క్రమశిక్షణ సమయపాలన పాటించాలని ఆస్పత్రి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైద్యం అందించాలని, వర్షాబావ పరిస్థితులకు అనుగుణంగా కావాల్సిన అత్యవసర మందులు, వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కావాల్సిన పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి వెంకట్ రాములు, ఆర్ఎంఓ డాక్టర్ బి జగదీశ్వర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భూదాన్ పోచంపల్లిలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ప్రారంభోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం నందు జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి పెద్దగూడెం గ్రామంలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,స్థానిక ఎంపిపి మాడుగుల ప్రభాకర్ రెడ్డి,జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లా రెడ్డి,ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు





# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ టౌన్ లో జిల్లా పరిషత్తు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,స్థానిక ఎంపిపి నూతి రమేష్ రాజు,జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి,ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.



# అమరవీరుల స్తూపం నాగోబా
# దేవాలయాల నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలి : కలెక్టర్

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 26 బుధవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాంబర్లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా ఐటిడిఏ పీవో కుష్బూ గుప్తా తో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అదిలాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమరవీరుల స్తూపం కేస్లాపూర్ లోని నాగోబదేవాలయాల నిర్మాణం పనులు త్వరగా ప్రారంభించి మూడు నెలల్లో పూర్తి చేయాలని వారు ఆదేశించారు ఈ రెండింటి నిర్మాణ పనుల కొరకు ప్రభుత్వం రెండు కోట్లు మంజూరు చేసినట్టు వివరించారు

# ఆర్ అండ్ బీ అసిస్టెంట్ ఇంజనీర్
# యం.డి జావిద్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

జనసముద్రం : జూన్ 26 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )రామగుండం రోడ్లు భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ యం.డి జావిద్ ను సస్పెండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టే అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని పలు మార్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ రామగుండం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడాన్ని జిల్లా కలెక్టర్ నేడు తన పర్యటనలో గమనించారు. ప్రభుత్వం నుంచి పనులు పూర్తి చేసేందుకు మార్గదర్శకాలు వచ్చినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రామగుండం రోడ్లు భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ యం.డి జావిద్ ను సస్పెండ్ చేస్తున్నట్లు, సంబంధిత ఇంజనీర్ పై విచారణ పూర్తయ్యే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలులేదని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

దామరచర్ల మండలం.జూన్ 26.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండల కేంద్రానికి చెందిన గంగుల గురమ్మ(113 సంవత్సరాలు) వృద్ధాప్యం చే మరణించడం జరిగినది,స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దామరచర్ల మండల కేంద్రంలోని వారి నివాసానికి చేరుకొని వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని ఆకాంక్షించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలం వెంకన్న యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

# అభిమానికి కృత్రిమ చెయ్యి పెట్టించిన ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని రామలింగంపల్లికి చెందిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అభిమాని రవి నాయక్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చేయి పోగొట్టుకున్నారు.ఎమ్మెల్యే కుంభం అతనికి కృత్రిమ చేయి పెట్టించారు.దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# బంద్ సాకుతో 10 గంటలకి స్కూలు మూసివేత ఇంటిదారి పట్టిన బడిపంతులు

**విద్యార్థుల భవిష్యత్తుపై నిర్లక్ష్యం వహిస్తున్న కస్తూరి నగర్ పంతులు.**

**ఏజెన్సీ గ్రామాల్లో బంద్ సాకుతో ప్రభుత్వ పాఠశాలలు మూసివేత..**

**బందుకు పిలిపునిచ్చింది విద్యాసంస్థలకా...? లేక పంతుల్లకా...?**

**ఏజెన్సీ ప్రాంతంలో ఎప్పుడేప్పుడు సెలవులు వస్తాయాని ఎదురుచూస్తున్న పంతుల్లు...**

**ఉపాధ్యాయుల పనితీరుపై బహిరంగంగా నిలదీసిన మారడం లేదు.**



జన సముద్రం న్యూస్ జూన్ 27 బయ్యారం మండల కేంద్రంలో జిల్లా పరిధిలో ఎక్కడ లేని విధంగా ఏజెన్సీ ప్రాంతలైన కస్తూరినగరం, జగత్రావు పేట, బోటి తండ, అల్లి గూడెం గ్రామల ప్రభుత్వ పాఠశాలను బందు సాకుగా చేసుకొని సుమారు ఐదు ఆరు ప్రభుత్వ పాఠశాలలు మూసి ఉపాధ్యాయులు ఇంటి బాట పట్టారు. ఏబీవీబీ విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చింది పాఠశాలల సమస్యల పైన లేక విద్యార్థులను ఇంటికి పంపించి ఉపాధ్యాయులు కాలక్షేపం చేయడానికా అని స్థానిక ప్రజలు మాట్లాడుకుంటున్నారు. వాస్తవంగా ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థుల భవిష్యత్తు పై ఎటువంటి ఆలోచన లేకుండా ఇలాంటి బంద్ పిలుపులతో ఎప్పుడేప్పుడు సెలవులు వస్తాయా..! ఎప్పుడు పాఠశాల నుంచి బయటపడి తమ తమ కార్యకలాపాలు, ప్రవేట్ వ్యాపారాలు నిర్వహించుకుందామని ఆసక్తిగా ఎదురు చూస్తారని, అంతే కాదు గతంలో అనేకసార్లు పాఠశాలలకు ఉదయం ఒక గంట ఆలస్యంగా రావడం సాయంత్రం గంట ముందే ఇంటి బాట పట్టడం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకపోలేదని క్రీడాల్లో నైపుణ్యాలు నేర్పించకపోవడం వంటివి చేస్తూ వారి ఇష్టానుసారంగా వ్యవహరించే ఉపాధ్యాయులను గ్రామస్తులు బహిరంగంగానే నిలదీసిన వారి తీరు మాత్రం మారడం లేదని విమర్శిస్తున్నారు. నెల రాగానే లక్షల్లో జీతాలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్,ప్రవేట్ చిట్టి దందా, పలు రకాల వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతూ కోట్లల్లో సంపాదిస్తూ విద్యార్థుల జీవితాలను చిన్న భిన్నం చేస్తున్నారని విద్యార్థిని తల్లిదండ్రులు స్థానికులు బహిరం గంగానే అక్కడక్కడ మాట్లాడుకుంటున్నారు. సామాన్య మధ్యతరగతి కుటుం బాల్లో పుట్టిన మా పిల్లలు కార్పొరేట్ శక్తులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని ఒకే ఒక సదుద్దేశంతో మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తుంటే ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉపాధ్యాయులపై పెట్టుకున్న నమ్మకం సన్నగిల్లుతుంటే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల నుండి కార్పొరేట్ పాఠశాలలో చేర్పించే అవకాశాలు లేకపోలేదని ఇప్పటికైనా ఈ ఉపాధ్యాయుల పనితీరు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందక చిన్నచితిక కూలి పనులు చేసుకుంటూ బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము కాయకష్టం చేసి మా బిడ్డలు కష్టం చేస్తూ ఉంటే భవిష్యత్తులో అత్యధిక శాతం నిరుద్యోగ రేటు పెరిగే అవకాశం ఉందని పలువురు విద్యావంతులు అభిప్రాయపడ్డారు



# రిపోర్టర్ నాగరాజుకు 5000 రూపాయలు నగదు,
# బియ్యం అందజేసిన టీజేయు జిల్లా అధ్యక్షుడు షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.26)జనసముద్రం న్యూస్ ఆత్మకూరు (ఎం) మండలంలోని తుక్కపురం గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆత్మకూరు మండలం అధ్యక్షులు గడ్డం నాగరాజు తండ్రి గడ్డం మురళి దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులతో కలిసి వెళ్లారు.అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ మరియు జిల్లా కమిటీ చేతులమీదుగా రిపోర్టర్ నాగరాజుకు 5000 రూపాయలు నగదు మరియు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు ఏ ఒక్కరికి ఆపద వచ్చినా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్,షేక్ అజీజ్,మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండల ప్రెస్ క్లబ్ ఏకగ్రీవంగా ఎన్నిక



చింతపల్లి. జూన్ 26 మన సాక్షి.చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం సీనియర్ పత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు క్షుణంగా చర్చించుకుని చింతపల్లి మండలంలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ సమన్యాయం జరిగే విధంగా నియమ నిబద్ధత తో కమిటీ పనిచేసే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పుప్పాల వెంకటేశ్వర్లు( మన సాక్షి ) ప్రధాన కార్యదర్శిగా పసునూరి వెంకటేష్( వార్త మిర్రర్ ), కోశాధికారిగా వనమాల వెంకటేష్( ఈనాడు), ఉపాధ్యక్షులుగా( జెల్ల నరసింహ గౌడ్) నవతెలంగాణ,జాయింట్ సెక్రటరీగా నాగిళ్ల రేణుక( దిశ ) ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా మోక్తాల శేఖర్( ఆంధ్రప్రభ) కోలుకులపల్లి కొండల్ ( సాక్షి) కురుమేటి అభిలాష్ ( నిజం) కోట్ల అరవింద్ ( జనసముద్రం) చింతకుంట రాకేష్ ( వెలుతురు) ఆడెపు సతీష్( శరణార్థి) తదితరులను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది.ఈ సందర్భంగా కమిటీ నిర్ణయం ప్రకార ఎప్పటికప్పుడు ప్రజలతో, అధికారులతో, ప్రజా ప్రతినిధులతో అందరి సహాయ సహకారాలతో క్లబ్ ను ముందుకు నడిపిస్తామని ముందుకు నడిపిస్తామని నూతన అధ్యక్షులు పుప్పాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.




# మాదకద్రావ్యాలు వాడితే కుటుంబాలు విచ్చిన్నం .

మెదక్ జిల్లా: జూన్ 26 జనసముద్రం న్యూస్ చిన్నశంకరంపేట మండలం మాదక ద్రావ్యల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై నారాయణ తెలిపారు బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో స్ స్థానిక బస్టాండ్ వరకు ఎస్సై ర్యాలీ నిర్వహించారు. ఎస్సై నారాయణ ,విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాల పైన వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిస కావద్దని చాలా ప్రమాదమని విద్యార్థులకు అవగాహన కల్పించారు.



# కేంద్ర మాజీ మంత్రి శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా
# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం

## -ముఖ్యఅతిథిగా హాజరైన కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-భారతీయ జన సంఘ వ్యవస్థాపకులు కేంద్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో చెట్లు నాటే కార్యక్రమం బిజెపి పట్టణ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,మరియు జిల్లా కార్యదర్శి వైజయంతి రమేష్ పాల్గొన్నారు.మరియు పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎంజాల మల్లికా,ప్రధాన కార్యదర్శి సరిత,ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పల్లెపాటి వేణు,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కిషన్ జి,పట్టణ కోశాధికారి రాజు,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు కట్కమోజు ఉషా కిరణ్,యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కంధారి శ్రీధర్,ఓ.బి.సి మొర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి జహంగీర్,బూత్ అధ్యక్షులు జిట్టా శివారెడ్డి,కిరణ్,తదితరులు పాల్గొన్నారులి



# యువత మత్తుపదార్థాలకు
# భానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదు

## - చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి పట్టణంలో బుదవారం రోజున శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో 'ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రగ్ అబ్యూస్' అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మాదగద్రవ్యాలు వాటి ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో దాదాపు 100 మంది స్టూడెంట్స్ వరకు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో పబ్లిక్ ప్లేస్లలో ఆటోలకు యాంటీ డ్రగ్స్ స్టిక్కర్లు అంటించి ప్రచారం చేయడం జరిగినది. ఈ సందర్భంగా చెప్పదండి సిఐ విద్యార్థులు యువత మొత్తుపదార్థులకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణాములపై కౌన్సిలింగ్ చేయడం జరిగినది. అదేవిధంగా మండలంలో ఎవరైనా గాంజా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం చొప్పదండి పోలీసు వారికి ఇవ్వగలరని ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.




## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి:జన్నారం ఎస్ఐ

ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ జూన్ 26 యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి వ్యసనం కాకూడదని జన్నారం మండల ఎస్ఐ రాజా వర్ధన్ కోరారు. యాంటీ డ్రగ్స్ డేను పురస్కరించుకొని బుధవారం రోజున జన్నారంలో పోలీసులు ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు యువత చదువుపై దృష్టి పెట్టాలని ఎస్ఐ సూచించారు. మత్తు పదార్థాలను తీసుకొనుట వలన యువత తమ మతిస్థిమితాన్ని కోల్పోయి ఆ మత్తులో అత్యాచారాలకు హత్యలకు దొంగతనాలకు విపరీతంగా ఆకర్షితులవుతున్నారు. మత్తు పదార్థాల వల్ల కుటుంబాలను కూడా దూరం చేసుకుంటున్నారు. వాటికి తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించి యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని వారు కోరారు.



## విలేజ్ సూపర్ మార్కెట్ ప్రారంభించిన టిడిపి ఇంచార్జ్ ముక్కా. రూపానంద రెడ్డి

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 26ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి కొర్లకుంట క్రాస్ రోడ్డు నందు 26/06/2024 చుట్టూ ప్రక్కల ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం కొరకు విలేజ్ సూపర్ మార్కెట్ కొర్లకుంట క్రాస్ రోడ్డు నందు వెలసిన సందర్భంగా విలేజ్ సూపర్ మార్కెట్ ప్రారంభమునకు ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. వారి వెంట టిడిపి నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎం ఆరోగ్య కార్యకర్తలని తిరిగి నియమించాలని చింతూరు ఐటిడిఏ పి ఓ కి వినతిపత్రం అందజేత

జన సముద్రం న్యూస్ చింతూరు :26,24:-రాష్టంలో అన్ని ఐటీడిఏ ల పరిధిలో ఆశ్రమ గురుకుల పాఠశాలలో ఏఎన్ఎం లను నియమించాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి. సంధ్యా రాణి మొదటి సంతకం ఏఎన్ఎం ల నియామకాల ఫైల్ పైన పెట్టడం హర్షించదగ్గ విషయం. గతంలో పనిచేసిన ఆరోగ్య కార్యకర్తలు గా పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి లని గతంలో స్కూల్. కాలేజీలలో పనిచేసిన వారిని మళ్ళీ తిరిగి విధుల్లో కి చేర్చి గతంలో జీతాలు తక్కువగా ఇచ్చేవారు అని తమకు జీతాలు పెంచి వారి కుటుంబ లను ఆదుకోవాలని చింతూరు ఐటీడిఏ పిఓ కి చింతూరు డివిజన్ హెల్త్ యూని యన్ అధ్యక్షురాలు ఆత్రం. ఉమా మహేశ్వరీ ద్వారా వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




## నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి, ఎన్.టి.ఏ ను రద్దు చేయాలి యస్ ఎఫ్ ఐ ధర్నా

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,జూన్26,. నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని, ఎన్.టి.ఏ ను రద్దు చేయాలని, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన నిరసన చేసి అనంతరం అక్కడ నుంచి ఆసీలమెట్ట జంక్షన్, ఆర్టిసి కాంప్లెక్స్, గురజాడ జంక్షన్ మీదుగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.రాము మాట్లాడుతూ నీట్, నెట్ పరీక్ష పేపర్ల లీకేజీలు దుర్మార్గమన్నారు. దీనివల్ల లక్షలాది మంది విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. బాదిత విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఎన్టిఎ ను రద్దు చేయాలన్నారు. పేపర్ లీకేజీ కి బిజెపి, మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలని. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలన్నారు. నీట్, యుజీ, పిజి పరీక్షల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల హక్కులని కాలరాస్తూ ఏర్పాటు చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్. ఐ జిల్లా నాయకులు జి. అజయ్, పి. సాయితేజ, రవి, నరేష్, అఖిల్ , డి.వై.ఎఫ్. ఐ జిల్లా అధ్యక్షుడు యు.ఎస్.ఎన్ రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని వైసిపి కార్యాలయాన్ని పరిశీలించిన ఏలూరు శాసన సభ్యులు:- బడేటి రాధాకృష్ణయ్య



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్.జూన్.26వైసిపి దుర్మార్గ విధానాలు అనేకం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని, వాటన్నింటినీ కూటమి ప్రభుత్వం కూకటివేళ్ళతో పెకళించేస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హెచ్చరించారు. ప్రజలకు జరిగే అన్యాయాన్ని ఏ మాత్రం సహించబోమని ఆయన కుండబద్దలుగొట్టారు. ఏలూరు ఎఎస్ఆర్ స్టేడియం సమీపంలో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా నిర్మించిన వైసిపి జిల్లా కార్యాలయ భవనాన్ని ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి దాన్ని తమకు లబ్దిగా మార్చుకోవడంలో వైసిపి నాయకులు సిద్ధహస్తులని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి కార్యాలయాల పేరిట ఆ పార్టీ నేతలు అక్రమ ప్యాలెస్‌లు కట్టుకోవడమే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఏలూరులో గతంలో ఇతరులకు కేటాయించిన స్థలాన్ని గత వైసిపి పాలకులు అక్రమంగా తమకు బదలాయింపు చేసుకున్నారని, ఇది ఎంతమాత్రం చెల్లదని అన్నారు. వైసిపి పాలకులు, నేతలు తమ ఆగడాలతో అధికార దుర్వినియోగానికి కూడా కారకులయ్యారని మండిపడ్డారు. దాదాపు 30 యేళ్ళకు పైబడి కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకున్నట్లుగా సృష్టించారని, అయితే అందుకు సంబంధించి గతంలో ఎటువంటి చెల్లింపులు చేయలేదన్నారు. ఇప్పుడు హడావుడిగా 12లక్షల రూపాయలు ఇచ్చి దాన్ని అధికారికం చేయాలని చూస్తున్నారని, ఇది ఎంతమాత్రం సాధ్యం కాదని ఆయన వెల్లడించారు. కోర్టులో ఉన్న భూమిని లీజుకు ఇవ్వడంలో పలువురు జిల్లా అధికారులు, ఇతరులు ఉన్నారని తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కూడా చర్యలు చేపడతామని ప్రస్తుతం వైసిపి కార్యాలయంగా నిర్మించిన భవనంలో ఉడా కార్యాలయం, లేదా ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులు మత్తు పానీయాలు వలన ఆరోగ్యం చెడిపోతుంది. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి వెల్లడి



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 26ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ గారు, స్పెషల్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు గారు ఏలూరు డీఎస్పీ శ్రీనివాసులు ఏలూరు టౌన్ సీఐ లు, ఎస్సీబీ అధికారులు అధ్వర్యము లో మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే నష్టాలపై ఏలూరు టీటీడీ కళ్యాణమండపం నుండి ఫైర్ స్టేషన్ వరకు విద్య సంస్థలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించినారురాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో గౌరవ హోం మినిస్టర్ శ్రీమతి వి అనిత గారు, రాష్ట్ర డి.జి.పి. శ్రీ సిహెచ్ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి యొక్క ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ గారు, స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు మరియు పోలీస్ అధికారులు వ సిబ్బంది తో ఈ రోజు అనగా 26.06.2024 వ తేది నాడు విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను గురించి అవగాహన కలిగించడమైనది. ఈ సమావేశం లో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి పురోభివృద్దికి పెనుభూతమైన గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత యొక్క ఆరోగ్యమునకు కలిగే నష్టాలను గురించి, భవిష్యత్ లో ఏ విధంగా వారి జీవితాలు పాడవుతయనే అంశంపై విద్యార్ధులుకు అవగాహన కల్పించడం జరిగింది.డ్రగ్స్ ప్రభావం వలన తల్లి తండ్రులు కష్టపడి చదివించి గొప్ప వాళ్ళను చేయాలనుకొన్న ఆశలు అడియాశలు అవుతాయని మరియు వాటి భారిన పడితే భవిష్యత్ అంధకారం అవుతుందో అవగాహన కలిగించినారు. విద్యార్థులకు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలో పలు సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్ధులను ఉద్దేశించి పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రత్యేకంగా మీ అందరితో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణం, రానున్న కాలంలో ఈ రాష్ట్రంలో మాదకద్రవ్యాలు లేకుండా చేయాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంకల్ప దీక్షతో ఈ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని,గంజాయి/ ఇతర మత్తుపదార్ధలను సేవించడం వలన జీవితం నాశనం అవుతుంది. సామాన్య ప్రజలగా గౌరవ ప్రదమైన జీవితం ఉండదని తెలియజేశారు మీరందరు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మరియు ఈ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారి ఆట కట్టించడానికి ఎల్లవేళల పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, మీకు ఎక్కడైనా మత్తుపదార్థాలను అమ్ముతున్నా లేదా సేవిస్తున్నా వారి వివరాలను పోలీస్ వారికి తెలియ చేయాలి అని, డ్రగ్ మాఫియా ముఠాల ను అరికటుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు. ఏర్పాటు చేసిన .టోల్ ఫ్రీ నెంబర్ 14500.గాని దగ్గరలో ఉన్న పోలీస్ వారికి తెలియ చేసి డ్రగ్ మాఫియాను అరికట్టడానికి ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు అమ్మిన సివించిన వారి యొక్క సమాచారము అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా వుంచడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలియ చేసినారు.

## అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి తల్లి బిడ్డని కాపాడి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జూన్.26. గుడివాడ పట్టణ స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దేవుళ్ళ మౌనిక అనే మహిళకు నిండు గర్భిణీ తో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆర్కే వారియర్స్ సంప్రదించగా వారు వెంటనే స్పందించి రక్తదానం చేసి తల్లి బిడ్డని కాపాడి మానవత్వనీ చాటడం జరిగింది ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే ఆలోచనతో గుడివాడ పట్నంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణానికి కాపాడడం జరుగుతుంది అని తెలియజేశారు, అదేవిధంగా ఈరోజు పెద్ద ఏరుకపాడు వార్డుకు చెందిన దేవల్ల మౌనిక నిండు గర్భిణీతో తీవ్ర రక్తస్రావం కావడంతో అత్యవసరంగా రక్తం అవసరం అవడంతో మమ్మల్ని సంప్రదించగా వెంటనే మా సభ్యులు నాగబాబు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలియజేశారు, అదేవిధంగా చాలామంది రక్తదానం ఇవ్వాలంటే లేని పోనీ అపోహలు మనసులో పెట్టుకొని దూరంగా ఉంటున్నారని దయచేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వడంతో కొత్త రక్తం ఏర్పడి ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు, మనకి తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మణిస్తారని దయచేసి గుడివాడ పట్నంలోని యువత ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు, ఈ కార్యక్రమంలో చరణ్, శివ శ్యాం బాబాయ్ ఫ్రెండ్ సర్కిల్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు








## పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్ అనూహ్యంగా దొరికిపోయిన పిన్నెల్లి

### పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

జనసముద్రంన్యూస్, జూన్ 26, పల్నాడు జిల్లా, మాచర్ల, నర్సరావుపేట.పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ పిటీషన్ ని బుధవారం 2.45ని.ల ప్రాంతంలో హైకోర్టు కొట్టేసింది. అయితే హైకోర్ట్ ఆదేశాలు తెలుసుకున్న పోలీసులు వెంటనే పిన్నెల్లిని అరెస్ట్ చేయటానికి బయలుదేరారు. పోలీసులు తనని సాయంత్రం లోపు అరెస్ట్ చేస్తారని తెలిసిన పిన్నెల్లి చెన్నై పారిపోవటానికి స్కెచ్ వేస్తున్నారు. అయితే 2.45 కి హైకోర్టు ఆదేశాలు రాగానే 2.57ని.లకే పోలీసులు పిన్నెల్లి ఇంటికి చుట్టుముట్టారు.ఈ పరిణామంతో ఖంగుతిన్న పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి, వెంటనే పారిపోవటానికి ప్రయత్నం చేశారు. పక్కనే ఉన్న బాత్ రూమ్ లోకి ఇద్దరూ ఒకేసారి వెళ్లి బాత్ రూమ్ తలుపులు వేసుకున్నారు. ఎంత సేపటికీ బయటకు రాకపోవటంతో పోలీసులు తులుపులు బద్దలుకొట్టి లోపలకి వెళ్ళ గా, అప్పటికే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి బాత్రూమ్ కిటికీ పారి పోయాడు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాత్రం ఎంత ప్రయత్నం చేసినా కుదరక పోలీసులకు దొరికి పోయాడు. సినీ ఫక్కీలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులకు దొరికి పోయాడు. లేకపోతే ఈ పాటికి, పోయిన సారి లాగా ఏ చెన్నైనో, హైదరాబాదో పారిపోయే వాడు.





## ఆశ్రమ బాలికల వసతి గృహాన్ని ఆకస్మిత తనిఖీ నిర్వహించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం అంకన్న గూడెం ఆశ్రమ బాలికలు వసతి గృహాన్ని ఆకస్మిత తనిఖీ నిర్వహించారువసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించి వారి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు బుధవారం అంకన్నగూడెం బాలికల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు ఆయా రికార్డులు పరిశీలించారు మౌలిక వసతులు కల్పనకు తనవంతు కృషి చేస్తానని వర్షాకాలంలో వచ్చే వ్యాధులు పిల్లలకు తగలకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు ప్రధానోపాధ్యాయురాలు బి గంగారత్నం పాఠశాలలో నైటు వాచ్మెన్ లేదని ఏఎన్ఎం అవసరత ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు అయితే ఐ టి డి ఏ పి ఓ సూర్య తేజ.తో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు అలాగే మీకు ఏ సమస్య వచ్చినా నేరుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని ఆయన అన్నారు అంకన్న గూడెం స్కూల్ తో నాకు ఎంతో అనుబంధం ఉందని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు అలాగే పిల్లలు ఎంతో బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు అలాగే ఈ కార్యక్రమంలో జనసేన ఉభయగోదావరి జిల్లా ఇంచార్జ్ గడ్డమడుగు రవికుమార్ మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము మండల నాయకులు చిర్రి రాంపండు సాయి, డేవిడ్ రాజ్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మరోసారి మంత్రి పొన్నం ప్రభాకర్ పై విరుచుకుపడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

## వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రమాణం చేసేందుకు ఎందుకు రాలేదంటూ సూటిగా ప్రశ్నించిన కౌశిక్ రెడ్డి



జన సముద్రం న్యూస్ హుజురాబాద్//ప్రతినిధి సతీష్ పల్లె//జూన్ 26: మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే ఆడి కౌశిక్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రమాణం చేసేందుకు రావాలని మంత్రిని పత్రికాముఖంగా పిలుపునియ్యగా రాకపోవడంతో ఆయన వేచి చూసి వెనుతిరిగారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. నేను విసిరిన సవాళ్లను స్వీకరించి రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చి తాను ఫ్లై యాష్ రవాణా విషయంలో అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేస్తారని భావించాను.. కానీ ఎందుకు రాలేదు ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పొన్న ప్రభాకర్ తాను గొప్ప నీతిమంతుడిని అని చెప్పుకుంటున్నారు..ఫ్లై యాష్ విషయంలో రూ.100 కోట్ల అవినీతికి మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్పడ్డారని తాను ఆరోపిస్తే ఇప్పటివరకు మంత్రి పెదవి విప్పలేదునీ పేర్కొన్నారు. నా ఆరోపణలపై ఆయన లీగల్ నోటీసు పంపించారు.. ఆయన లీగల్ నోటీసులకు భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇది తిరుమల తిరుపతి దేవస్థానం వారి వెంకటేశ్వర స్వామి ఆలయం. నాకు దేవుడిపై నమ్మకం విశ్వాసం ఉన్నాయి, అవినీతికి పాల్పడలేదని పొన్నం ప్రభాకర్ ప్రమాణం చేస్తే తాను క్షమాపణ చెప్తానని కూడా బహిరంగంగా ప్రకటించానన్నారు. నిజంగానే పొన్నం ప్రభాకర్ నిజాయితీపరుడు అయి ఉంటే ఈరోజు తాను విసిరిన సవాల్ స్వీకరించి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఎందుకు రాలేదు? అని ప్రశ్నించారు. సరిగ్గా 11 గంటలకు వస్తానని చెప్పాను వచ్చాను మరి పొన్నం ఎందుకు రాలేదు? నా సవాల్ ను స్వీకరించలేదంటేనే తెలిసిపోతోంది.. పొన్నం ప్రభాకర్ తాను 100 కోట్ల స్కాం చేశానని పరోక్షంగా అంగీకరించారని, ఇది తద్వారా నిరూపణ కూడా అయింది అని కౌశిక్ పేర్కొన్నారు. నా మీద ఆరోపణలు వస్తే నిన్న నేను కాంగ్రెస్ పార్టీ సవాల్ ను స్వీకరించి ప్రమాణం చేసేందుకు చెల్పూరు హనుమాన్ దేవాలయానికి బయలుదేరుతుంటే నన్ను అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా నేను సిపిని, ఏసీపిని, సిఐని చిల్పూర్ కు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని.. అవసరమైతే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఒక్కడినే వెళ్తానని రిక్వెస్ట్ చేశాను.. అయినా వారు నన్ను అనుమతించలేదన్నారు. అయినప్పటికీ.. ఇచ్చిన మాట ప్రకారం.. తడి బట్టలతో వెళ్లి ఇంటినే గుడిలా భావించి వెంకటేశ్వరస్వామి కండువా ధరించి హనుమాన్ చిత్రపటంతో తడి బట్టలతో ఎవరి వద్ద ఒక రూపాయి తీసుకోలేదని అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేశానన్నారు. నా నిజాయితీని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ముందు నిరూపించుకున్నాను అని స్పష్టం చేశారు. నా నిజాయితీని యావత్ తెలంగాణ ప్రజలకు నిరూపించుకున్నాను అని తెలిపారు. కానీ పొన్నం ప్రభాకర్ తన సవాల్ ను స్వీకరించలేదు.. తాను రమ్మని చెప్పిన పొన్నం ప్రభాకర్ ఎందుకు రాలేదు? పొన్నం ప్రభాకర్ తన అవినీతికి ఆధారాలు ఉన్నాయా అని అడుగుతున్నాడు! తను గతంలో కూడా ఆధారాలు చూపించానని కౌశిక్ తెలిపారు. ఇదిగో చూడండి ఇది ఫ్లై యాష్ కు సంబంధించిన పర్మిట్ బిల్లు.. ఇందులో ఎన్ని టన్నుల యాష్ తీసుకు వెళుతున్నారో రాయడం లేదు.. ఇందులో సంబంధిత సిబ్బంది యొక్క సంతకం ఉన్నది.. అవుట్ పాస్ ఇచ్చారు.. మీరు స్పష్టంగా చూడవచ్చు అంటూ మరొకసారి పలు రసీదులు చూపించారు. నిజానికి దీనికి జీఎస్టి వే బిళ్ళు కూడా ఉండాలి కానీ మేము అది అడగడం లేదని, ఫ్లై యాష్ లారీలను తాను నేరుగా పట్టపగలు హుజురాబాద్ లో పట్టుకున్నాను.. దాన్ని వే బ్రిడ్జి పై చూస్తే ఒక్కో లారీ 76 టన్నులకు పైగా ఉందని తెలిపారు.. నిబంధనల ప్రకారం 16 టైర్ల లారీలో 36 టన్నుల యాష్ మాత్రమే తీసుకువెళ్లాలి కానీ ఇక్కడ నిబంధనలను తుంగలో తొక్కారని స్పష్టంగా అర్థం అవుతుంది కానీ పొన్నం ప్రభాకర్ తెలివిగా ఈ వ్యవహారంతో నాకు సంబంధం లేదని చెప్తున్నారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. రవాణా శాఖ మంత్రిగా ఈ వ్యవహారంలో నీకు సంబంధం లేదా అని నేను సూటిగా ప్రశ్నిస్తున్న అని చెప్పారు. రవాణా మంత్రి ఆధ్వర్యంలో నిబంధనలను తుంగలో తొక్కి విలువైన, ప్రజలకు ఉపయోగపడే రోడ్లను నాశనం చేస్తున్నారని, గత తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రోడ్లను నిర్మాణం చేస్తే.. అధిక లోడుతో లారీలకు అనుమతులు ఇచ్చి రోడ్లను నాశనం చేస్తున్నారని కౌశిక్ మండిపడ్డారు. ఫ్లై యాష్ రోడ్లమీద పడితే ప్రజల ప్రాణాలు పోతున్నాయని, పొన్నం ప్రభాకర్ శవాల మీద డబ్బులు ఏరుకుంటున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. అధికారులు, మంత్రులు ఎవరు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు వారందరి వివరాలు బ్లాక్ బుక్ లో నమోదు చేస్తున్ననని, మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ వస్తారని, అవినీతికి పాల్పడుతున్న అధికారులకు మంత్రులకు మళ్లీ బ్లాక్ డేస్ రాక తప్పదని హెచ్చరించారు. బ్లాక్ డైరీలో మొట్టమొదటి పేరు పొన్నం ప్రభాకర్ దే అని మీడియా సమక్షంలోనే దీన్ని రాస్తున్న అన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ ఫ్లై యాష్ స్కాన్ అని డైరీలో రాసి దాన్ని పాత్రికేయులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రదర్శించారు. సీఎంగా కేసీఆర్ మళ్లీ వచ్చిన తర్వాత పొన్నం ప్రభాకర్ తిన్న 100 కోట్లు కక్కిస్తామన్నారు. యావత్ తెలంగాణ ప్రజలు గమనించాలని, ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు స్కాములు చేశారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు మాత్రం అమలు చేయలేదని, పొన్నం ప్రభాకర్ ఫ్లై యాష్ స్కేమ్ లో రూ.100 కోట్ల అవినీతికి పాల్పడ్డారని వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఈరోజుతో నిరూపణ అయిపోయిందని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన వెంట హుజురాబాద్ నియోజకవర్గంకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజు 150 వ జయంతి




పల్లె సతీష్ జన సముద్రం న్యూస్ ప్రతినిధి హుజురాబాద్ జూన్ 26: మానవవాద నిలయం మానవ వికాస వేదిక, బి ఎస్ పి మరియు మిత్రా సంఘాల ఆధ్వర్యంలో ఛత్రపతి సాహు మహారాజు జయంతి HUMANIST HOUSE ఆఫీస్ లో జరిగింది.భారత దేశం చరిత్ర లో ఒక సువర్ణ రాజరిక పాలన జరిగింది. సాహు మహారాజు మహాత్మ జ్యోతిరావు పూలే ఛత్రపతి శివాజీ లా వారసుడిగా కృషి చేసిన మహా నీయుడు భారత దేశంలో ఆర్థికంగా వెనుక బడిన కులాలను గుర్తించి వారికీ విద్యా వైద్యం మరియు వ్యవసాయం చేసుకొని జీవించే రైతులను సబండ జాతులు అందరు కూడ తన రాజ్యం లో బాధ పడకుండా జీవించాలి కులంతో పనీ లేకుండా అందరు సమానమే అనేది మార్పులు చేస్తూ వచ్చాడు మహిళాల కోసం కూడ హక్కులు కల్పించిన గొప్ప వారు సాహు మహారాజు ముందు తరాల చరిత్ర చదివి తన రాజ్యంలో వాటిని అమలు చేసిన మహనీయుడు సాహు మహా రాజు గారు ఇలాంటి చరిత్రలను మనం చదివి చైతన్యం అయి మనము కూడ సమాజం మార్పులు చేయడానికి ప్రయత్నం చేయండి అనీ చాలా మంది నాయకులు వారి అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ముందుగా సాహు మహారాజు గారికి నాగరాజు ఆర్ట్స్ హుజురాబాద్ గారు పూలమాల వేసి ప్రారంభం చేయగా సభ అధ్యక్షులు గా రొంటాల బుచ్చయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానవ వికాస వేదిక తెలంగాణ వహించిన కార్యక్రమం లో వివిధ సంఘాల నాయకులు బి ఎస్ పి నుండీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు వారు సాహు మహారాజు గారు చేసిన చేసిన సేవలు అభివృద్ధి గురించి చాలా విషయాలు చెప్పడం జరిగింది.కార్యక్రమం లో పాల్గొన్న వారు వేల్పుల మల్లేష్ , సంధ్యేల వెంకన్న మహాత్మ జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ , రాం శ్రీనివాస్, బెల్లి రాజయ్య మాజీ ఉపసర్పంచ్ కందుగుల, పల్లె ప్రశాంత్, మారేపెల్లి మొగిలయ్య ,మంద సమ్మయ్య,కలవ్వల మల్లయ్య రాం సారయ్య, వార్డు సభ్యులు, సోషల్ వర్క్, బొడ్డు ఐలయ్య కొకంటి స్వామి జిల్లా మాజీ అధ్యక్షులు మానవ వికాస వేదిక కరీంనగర్,కొమురయ్య , కోడూరి సమ్మయ్య అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రభాకర్ సోషల్ వర్కర్, ఎం.రవీందర్ చల్లూరి రాజు పాల్గొన్నారుజి

# డ్రగ్స్ అలవాటు చట్టరీత్య నేరం

## గంజాయి డ్రగ్స్ పై యువత అవగాహన చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## సబ్ ఇన్స్పెక్టర్ ఇరుగు రవికుమార్



దామరచర్ల మండలం.జూన్ 26.(జనసముద్రం న్యూస్):గంజాయి డ్రగ్స్ మత్తు పానీయాలు వాడుతూ యువత పెడదారిన పడుతు అనారోగ్య బారిన పడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని డ్రగ్స్ వాడినట్లు తేలితే చట్టరీత్య శిక్ష తప్పదని సబ్ ఇన్స్పెక్టర్ ఇరుగు రవి కుమార్ హెచ్చరించారు.అంతర్జాతీయ డ్రగ్స్ దినోత్సవం సందర్భంగా దామరచర్ల మండల కేంద్రంలోని ఆర్కే గ్రాండ్ హోటల్ నుండి జానపాడు ఎక్స్ రోడ్డు వరకు విద్యార్థులు,యువత,ప్రజలతో కలిసి డ్రగ్స్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఇట్టి సందర్భంగా వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి నిషేధం ఉన్న మత్తు పానీయాలు వాడకం చట్టరీత్య నేరమని మత్తు పదార్థాలపై యువత అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.చిన్న వయసులోనే యువత నిషేధం ఉన్న డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడుతూ అనారోగ్యం తెచ్చుకుని చనిపోతున్నారని అన్నారు.తల్లిదండ్రులు 15 సంవత్సరాలు నిండిన వారి పిల్లల అలవాట్లను తెలుసుకొని నడవాలని లేదంటే మా దృష్టికి వచ్చి డ్రగ్స్ వాడుతున్నట్లు తేలితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు.ఈ నిషిదిత డ్రగ్స్ గంజాయి పై మండల వ్యాప్తంగా గ్రామాలలోనే అధికారులు,ప్రజలు,యువత డ్రగ్స్ ను రూపుమాపేందుకు పోలీసు వారికి సహకరించాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎస్ నాగిరెడ్డి,పోలీస్ సిబ్బంది,గ్రామపంచాయతీ కార్యదర్శులు,నాయకులు పొదిలి శీను,గోపాల్ ,సైదిరెడ్డి, రవికుమార్, కొండారపు బ్రదర్స్,వీరు నాయక్,గాలం వెంకన్న,పరంగి సురేష్, నరేష్, పూర్ణ, మాలు నాయక్, పరమేష్,పోలేపల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడని డ్రగ్స్,గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

## శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి..







దామరచర్ల మండలం.జూన్ 26.(జనసముద్రం న్యూస్):మిర్యాలగూడ పట్టణంలో పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన ర్యాలిని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించి పట్టణంలోని 2 టౌన్ స్టేషన్ వరకు ర్యాలీ లో పాల్గొన్నారు,ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు,అలాగే మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొద్ది సంవత్సరాలుగా గంజాయి,డ్రగ్స్ లాంటి మారక ద్రవ్యాల వ్యసనాలకు ఎంతో మంది యువత బానిసలుగా మారి వారి జీవితంతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు,కానీ ఇకపై అలాంటి పరిస్థితి ముందు ముందు ఉండకుండా మిర్యాలగూడ నియోజకవర్గం గంజాయి,డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని మేము బలంగా నిర్ణయించుకున్నాం అని అన్నారు,గంజాయి,డ్రగ్స్ నీ పూర్తిగా నిర్మూలన చేసేందుకు పోలీస్ సిబ్బంది కూడా సీక్రెట్ సెర్చింగ్ చేస్తూ దాదాపు రెండు నెలల లోనే ఎంతో మంది డ్రగ్స్,గంజాయి వ్యాపారం చేసే వారిని మరియు సేవించే వారిని పట్టుకోవడం జరిగింది,పోలీస్ అధికారుల కృషికి వారిని అభి అభినందిస్తున్నామన్నారు,అదే విధంగా పనిచేస్తూ డ్రగ్స్,గంజాయిని పూర్తిగా నిర్మూలన చేయాలని పోలీస్ అధికారులను కోరారు,ముఖ్యంగా ఈ మారకద్రవ్యాల వ్యసనాలకు బానిసలు అవుతున్న యువకుల తల్లి తండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ వహిస్తూ వారిని దారిలో పెట్టాల్సిన అవసరం చాలా ఉందని అలాగే ఈ గంజాయి,డ్రగ్స్ సేవించే వారి,వ్యాపారం చేసే వారి వివరాలు ఎవరికి తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు,మరియు ప్రతీ పాఠశాలలో,కాలేజీలో ఉదయం ప్రార్థన సమయంలో ఈ మారక ద్రవ్యాల నిర్మూలనపై కొద్దిసేపు పిల్లలకు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో పోలీస్ అధికారులు,విద్యార్థులు,కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# రైతులకు అంతర్ పంటల పై అవగాహన సదస్సు

ఎల్కతుర్తి జూన్ 26 జన సముద్రం న్యూస్ అంతర పంటలు వేసుకోవడం వల్ల అధిక లాభాలను సాధించవచ్చని బీసీఐ ప్రాజెక్ట్ మేనేజర్ మహేందర్ అన్నారు. డబ్ల్యూ డబ్ల్యూఎఫ్ బిసిఐ నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రీజనరేటివ్ అగ్రికల్చర్ లో భాగంగా ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామంలో నవధాన్యాలతో సేంద్రియ ఎరువు తయారు చేసుకోవడంలో మెలుకువలను ఆయన రైతులకు వివరించారు.30 రోజుల కింద వ్యవసాయ క్షేత్రంలో నవధాన్యాలు చల్లడంతో ఏపుగా పెరిగిన మొక్కలను నేలలో కలియదున్నా లని. నవధాన్యాల మొక్కలతో పచ్చిరొట్ట ఎరువు తయారు చేసే విధానాన్ని రైతులకు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...పప్పు జాతి విత్తనాలతో పచ్చిరొట్ట ఎరువు తయారు చేసుకోవడం వల్ల భూసారం పెరుగుతుందని, నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని,పోషకాల స్థాయి పెరుగుతుందని రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గి, అధికంగా పంట దిగుబడులు వస్తాయన్నారు. పచ్చిరొట్ట ఎరువు తయారు చేసుకోవడం వల్ల భూసారం పెరుగుతుందని, రైతులు పూర్తిగా రసాయనక ఎరువుల వాడకం తగ్గించాలని ఆయన సూచించారు. పచ్చిరొట్టతో ఎరువుల తయారీ అనేది పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. పత్తితో పాటు ఇతర ప్రధాన పంటల్లో పెసరు, కందిని అంతర పంటలుగా వేయడం వల్ల రైతులు అధిక దిగుబడిన సాధించవచ్చని, ఆ దిశగా రైతులు ప్రయత్నం ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీఐ క్షేత్ర సిబ్బంది లత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం

## -నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలి

## -విద్యార్థుల తల్లిదండ్రులకు నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలి

సతీష్ పల్లె జన సముద్రం న్యూస్ ప్రతినిధి హుజురాబాద్: నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ని నిరసిస్తూ హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ జరిపించాలని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్ధకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే మళ్ళి నీట్ పరీక్ష నిర్వహించాలని, నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రధాని నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ చేసినటువంటి దోషులను కఠినంగా శిక్షించాలని యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సందమల్ల నరేష్, టేకుల శ్రవణ్, జంగ అనిల్, చల్లూరి విష్ణువర్ధన్, ముక్క రవితేజ, కెఆర్ బిక్షపతి, అజయ్, సాయి, రాజేష్, నరేష్, సంజయ్, గణేష్, రాము, అన్వేష్ పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక.

జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట్:జూన్ 26: లక్షెట్టిపేట్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ( రి నెం 52/2023) బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా చెరుకు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షులుగా కొత్త కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా నంది తిరుపతి, కొండాజీ శ్రీనివాస్, షాహిద్, సౌడం రాజు, ప్రధాన సలహాదారుగా కొక్కిస శ్రీనివాస్, కోశాధికారిగా దూడ సందీప్, సలహాదారులుగా మల్యాల సంతోష్, ఏం డీ జావీద్, నేరెళ్ల లక్ష్మీ రాజం( స్వామి ), కొండ ప్రవీణ్, ప్రచార కార్యదర్శిగా గుర్రాల శశిధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బోనగిరి కుమార్ మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలోనే మొదటిసారిగా పట్టణంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ భవన్ ను ఏర్పాటు చేసి విలేకరులకు తగిన భరోసానిచ్చి, హక్కులను దశల వారీగా సాధించుకుంటున్నామన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో అర్హులైన పాత్రికేయులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాల కోసం కూడా కృషి చేస్తామన్నారు. సామాజిక బాధ్యతతో పాత్రికేయులు పని చేసి సమాజంలో మంచి పేరు పొందడానికి ప్రయత్నించాలన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చిర్ర రవి, దీటి కిరణ్ కుమార్, షాహిద్, మోత్కూరి నారాయణ గౌడ్,మహేష్, సందీప్, ఉదయ్, షకీబ్, సత్యం, ప్రసాద్, రాజు సౌడం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఏబివిపి బంద్ విజయవంతం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండల, పట్టణ పరిధిలో గల విద్యాసంస్థలు బుదవారం రోజున 'అఖిల భారతీయ విద్యార్థి పరిషత్' రాష్ట్రశాఖ పిలుపు మేరకు చొప్పదండి శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం చేయడం జరిగింది .ఎస్ఎఫ్ డి కన్వీనర్ మునిగంటి రాజు, భీమనతిని వరుణ్, శ్రీను, అజయ్, కుమార్, వెంకటేష్ తదితరులు ఉన్నారు

# మాన్‌సూన్ వేళ.. కేరళ భళా..

**ప్రకృతి ఒడిలో**

కేరళలో ముచ్చటైన ప్రదేశం తెన్మల. ఇది కొల్లాం నగరానికి సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. తెన్మల అంటే తేనె గుట్ట అని అర్థం. ఒకప్పుడు ఇక్కడి చెట్టు, పుట్ట, గుట్ట తేనెపట్టులతో అలరిస్తూ ఉండేది. ఇప్పటికీ ఇక్కడి వనాల్లో ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, చెట్లు చాలా కనిపిస్తాయి. తొలకరి పలకరింపుతో తెన్మల తనువెల్లా హరివిల్లు విరబూస్తుంది. ప్రకృతి ఆరాధకులకు తప్పకుండా నచ్చితీరుతుంది. సాహస యాత్రికులకు ట్రెక్కింగ్, రాక్ ట్రక్లైంబింగ్ అందుబాటులో ఉన్నాయి. తెన్మల డ్యామ్, బటర్ ఫ్లై సఫారీ, షెందుర్ని వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, పాండవుల గుహ ఇలా తెన్మల చుట్టపక్కల బోలెడన్ని విహార కేంద్రాలున్నాయి.

**కోలాహలం.. కోవలం**

కోవలం అంటే 'కొబ్బరిచెట్ల వనం' అని అర్థం. ఈ ప్రాంతంలో కొబ్బరి చెట్లు విపరీతంగా ఉంటాయి. తివేంద్రం నుంచి 17 కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ విహార కేంద్రం పర్యాటకులకు స్వర్గధామం. అరేబియా సముద్రం అందాలు వీక్షించాలంటే కోవలం సరైన ఎంపిక. రుతుపవనాల వేళ తీరం వెంబడి వీచే చల్లటి గాలులకు తనూలతిక వయ్యారాలు పోతుంది. అదే సమయంలో గగన తలంలోని కారుమబ్బుల గుంపు పలకరిస్తుంది. చిరుజల్లులతో మొదలైనా తీరం నుంచి కదలం. జడివానగా పెరిగినా.. తనువంతా తడిసి ముద్దయిపోతున్నా.. ఇసుక తిన్నెల్లో స్థిరంగా ఉండిపోతాం.

**దేశమంతా రుతుపవనాలు విస్తరించడంతో.. వానలు జోరందుకుంటున్నాయి. కేరళ పడమటి కనుమలను దాటుకొచ్చిన మేఘాలు ఓ చోట ఉరుముతూ కురుస్తున్నాయి. ఇంకోచోట ఊరిస్తూ ఉసూరుమనిపిస్తున్నాయి. ఎక్కడెలా ఉన్నా.. మాన్‌సూన్ సందడి కేరళలో భలేగా ఉంటుంది. పరవళ్లు తొక్కే నదులు ఒకపక్క, నిశ్చలంగా ఉండే కడలి వెనుక జలాలు మరోపక్క.. వీటి పక్కగా ఏపుగా పెరిగిన కొబ్బరిచెట్లు ఇలా ప్రకృతి దిద్దిన కేరళ కథాకళి నృత్యం కన్నా ఇంపుగా ఉంటుంది. ఇన్ని అందాలు తొలకరి జల్లుల్లో మరింత మెప్పిస్తాయి. మలయాళ సీమను దర్శించాలన్న మనోరథాన్ని ఈడేర్చుకునే సరైన సమయం ఇది. ఎందుకు ఆలస్యం చలో కేరళ..**







## గూటిపడవలో..

కేరళ పర్యటన ఎక్కణ్నుంచి మొదలుపెట్టినా ఇంపుగానే ఉంటుంది. వేటికవే ప్రత్యేకమైనవి. 'తూర్పు వెనిస్'గా పేరున్న అలెప్పీలో కాలువలు కోకొల్లలు. తేలికపాటి తెప్పల్లో గింగిరాలు కొడుతూ.. పర్యటించవచ్చు. గూటి పడవలో బోటీ తింటూ సాగిపోవచ్చు. రిచ్ హౌస్‌బోట్‌లో దూరి రేయంతా సేదతీరొచ్చు. కాలువ గట్లపై ఆకుపచ్చ తివాచీలు కనువిందు చేస్తాయి. పడవ ప్రయాణంలో ఉండగా చిరుజల్లులు కురిశాయా.. మీరు అదృష్టవంతులే! ఈ సమయంలో నారికేళ నూనె వాసన పడకపోయినా%ొ% అడిగిమరీ అందులో మిర్చీలు వేయించుకొని తింటారు. అలెప్పీ సరసనే ఉంటుంది వెంబనాడ్ సరస్సు. ఇందులోని పతిరమన్నాల్ ద్వీపం తప్పకుండా చూడాల్సిన ప్రదేశం. కాలువలు, సరస్సులే కాదు.. అలెప్పీకి అల్లంత దూరంలో మరారీ బీచ్, కృష్ణపురం బీచ్, అలెప్పీ లైట్‌హౌస్ ఇలా వరుసపెట్టి చూస్తూ రోజులు గడిపేస్తారు.

## వారెవ్వా.. వయనాడ్

గిరుల లోగిలి వయనాడ్ తొలకరి వేళ కడిగిన ముత్యంలా మెరిసిపోతుంటుంది. వయల్ (వరి పంటలు), నాడ్ (ప్రాంతం) వరి అధికంగా పండే ప్రాంతం కావడంతో దీనికి ఆ పేరు వచ్చింది. వయనాడ్ జిల్లా సముద్రమట్టానికి 700 నుంచి 2100 మీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. కొండలు, లోయలు, కాలువలు, కాఫీ, టీ తోటలతో ఆ ప్రాంతమంతా ప్రకృతికి చిరునామాగా కనిపిస్తుంది. కురువా ద్వీపం, బాణాసుర సాగర్, మీనముట్టి జలపాతం ఇవన్నీ వయనాడ్ పర్యాటకులకు కావాల్సినంత ఆనందాన్నిస్తాయి.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం 27,జూన్,2024

## విధి నిర్వహణలో అప్పగించిన పనులను బాధ్యతతో పూర్తిచేయాలి:జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి..



జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్.జూన్.26
ప్రభుత్వప్రాధాన్యత అంశాల అమలులో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.

బుధవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో ఏలూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సెక్షన్ల అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెరుగైన పనితీరు ప్రదర్శించి, వారికి కేటాయించిన అంశాలను సమయపాలనతోపాటు తమకుఅప్పగించినపనులనుసమర్ధవంతంగాపూర్తిచేయాలన్నారు. ఫైల్స్ నిర్వహణ, నిర్దేశిత నివేదికలను సమర్పణలో ఎటువంటి జాప్యంలేకుండా సకాలంలో సంబంధించిన పనులు పూర్తిచేయాలని అన్నారు. కలెక్టరేట్ లోని ఎస్టాబ్లిష్ మెంట్, కో-ఆర్డినేషన్, మినిస్టీరియల్ సెక్షన్, భూసేకరణ, తదితర విభాగాల అధికారులు, సిబ్బంది ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలను క్షుణంగా తెలుసుకొని ఏ రోజుకు ఆ రోజు నివేదికలను తయారుచేసి సమర్పించాలని తెలిపారు.సమావేశంలో డిఆర్ఓ డి. పుష్పమణి, ఎవో కె. కాశీవిశ్వేశ్వరరావు, సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇ-చలానాలను రద్దు చేయండి:సిఐటియు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వినతి

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్.జూన్.26
ఏలూరు నగరంలో ఆటోలు, టాక్సీ లపై విధించిన ఇ-చలానాలను రద్దు చేయాలని కోరుతూ ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ (చంటి) గారికి సిఐటియు నాయకులు బి సోమయ్య, జె గోపి, బి సూరిబాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఏలూరు నగరంలో పాత బస్టాండ్, ఫైర్ స్టేషన్ సిగ్నల్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ద్వారా ఇ-చలానాలను విధించడాని నిలిపివేయాలని కోరారు. ఏలూరు నగరంలో ఉన్న ఆటో మరియు ట్యాక్స్ లపై 300 నుండి 30 వేల రూపాయల వరకు విధించడం వలన డ్రైవర్లు తీవ్ర ఆందోళన గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. స్వయం ఉపాధిగా జీవనోపాధి పొందుతున్న ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల సంక్షేమాన్ని చూడాల్సిన ప్రభుత్వం ఇ-చలానాలు విధించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇ-చలానాల ద్వారా వచ్చే ఆదాయం నుండి చెల్లింపులు చేస్తామని, 558 కోట్ల రూపాయలు అప్పుగా తీసుకురావడాని తీవ్రంగా ఖండించారు. ఏలూరు పాత బస్టాండ్ వద్ద సిగ్నల్ పాయింట్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని ఏటవాలుగా ఉన్న రహదారిపై సిగ్నల్ పాయింట్



ఏర్పాటు చేసి జీబ్రా లైన్ కి, స్టాప్ లైన్ కి మధ్య దాదాపు 20 మీటర్ల దూరం ఉండటం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. నేరస్తులను, నేరాలను అదుపు చేయడానికి వినియోగించాల్సిన సీసీ కెమెరాలు, ఆదాయ వనరుగా మార్చుకొని ప్రభుత్వం డ్రైవర్ల రోజువారి ఆదాయాన్ని కొల్లగొడుతుందని, తక్షణమే విచారణ జరిపి డ్రైవర్ల జీవనోపాధిని కాపాడాలని కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన బడేటి రాధాకృష్ణ (చంటి) ఆటో డ్రైవర్ల సమస్యపై ప్రభుత్వంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ జానుబాబు, కోలా రాజా, అడ్డాల రాజు, పిట్ట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవో ఎంఎస్ నెంబర్ 3ను పునరుద్దించకుండా మెగా డీఎస్సీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయ పోస్టులను ఎలా భర్తీ చేస్తారు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఏపీ

జనసముద్రం న్యూస్ చింతూరు :- జూన్ 26:
ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కనితి శేఖర్ రాష్ట్ర కార్యదర్శి పుసం శ్రీనుల ఆధ్వర్యంలోని టీచర్స్ బృందం స్థానిక రంపచోడవరం గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి ని మర్యాదపూర్వకంగా కలసి జీవో ఎంఎస్ నెంబర్ 3ను పునరుద్ధరణ మరియు ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం 20204 ఆవశ్యకతపై తెలుపుతూ వినతి పత్రం అందించారు.

అనంతరం వారు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అర్హులైన స్థానిక ఆదివాసి అభ్యర్థులకు మాత్రమే చెందాలని భారత రాజ్యాంగం చెపుతుంటే కొంతమంది ఏజెన్సీ ప్రాంతానికి అక్రమంగా వలస వచ్చి గిరిజనేతర అభ్యర్థుల కోసం ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు, ప్రత్యేక చట్టాలు, ప్రత్యేక జీవోలను మారుస్తారా అని ప్రశ్నించారు .

జీవో ఎంఎస్ నెంబర్ 3 ను గౌరవ సుప్రీంకోర్టు ద్వారా గిరిజనేతరులు ది:22. 4. 2020 నా రద్దు చేయించి ఉన్నందున తక్షణమే ఈ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం 2024 చేసి తరువాత మెగా



డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నిరుద్యోగులకు 100% రిజర్వేషన్ కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను ,జిల్లా నాయకులు కట్టం వీరయ్య , నూప అనిల్, సొందే శిరమయ్య, పాయం ఆదినారాయణ, కాక రాజు, పూరి రవి,కట్టం, చిచ్చాడి జితెంద్ర,కరటం కన్నయ్య, కరక కొండయ్య, అలవాల ప్రశాంత్,ఐటీడీఏ రంపచోడవరం ఇంచార్జ్ సొందే వెంకట్రావు, చింతూరు, కూనవరం , వి . ఆర్.పురం,ఎటపాక అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన: సెబ్ అధికారులు





జనసముద్రంన్యూస్ ,మాచర్ల,
జూన్ 26 , పల్నాడు జిల్లా.
మాచర్ల పట్టణంలోని శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం వ్యాసరచనలు పోటీని నిర్వహించి, గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ, బహుమతులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె లక్ష్మి కుమారి,చేతుల మీదుగా అందజేశార.అనంతరం విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి రింగ్ రోడ్డు సమీపము నందు మానవహారంగా నిలబడి ప్రతి ఒక్కరికి మాదకద్రవ్యాల గురించి, దానివల్ల యువత ఏ విధంగా చెడిపోతున్నారో అని వాటిని వివరించి మాదకద్రవ్యాలను ఎక్కడైనా మీ సమీపంలో విక్రయిస్తున్నట్లయితే వారు సెబ్ అధికారులకు కంప్లైంట్ ఇస్తే విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. అలాగే కంప్లైంట్ ఇచ్చిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతాము అందరు కూడా గంజాయి మత్తు కి బానిసలు కాకుండా దూరంగా ఉండాలి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎక్సైజ్ సీఐ మరియు ఎస్ఐ మరియు విపిసొత్ ఎస్పై అలాగే కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు..

## ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి ఐపీఎస్ ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ని ఆకస్మిక తనిఖీలునిర్వహించినారు

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 26
ఈ ఆకస్మిక తనిఖీలలో మహిళా పోలీస్ స్టేషన్ లో ఉన్న రికార్డులను పరిసరాలను పరిశీలన చేసి ఇప్పటివరకు నమోదు చేసిన కేసు వివరాలను గురించి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విశ్వం గారినిఎస్ఐ క్రాంతి ప్రియను అడిగి తెలుసుకున్నారు.
నమోదు కాపాడినటువంటి కేసులలో పెండింగ్ అరెస్టులను గురించి వాటి వివరాలను గురించి ఎస్పీ గారు అధికారులను అడిగి తెలుసుకుని త్వరితగతిన నమోదు కాబట్టే నటువంటి కేసులను కోర్టులలో చార్జీషీట్ ఫైల్ చేసేలాగా అధికారులకు దశ దిశ నిర్దేశించినారు
మహిళా పోలీస్ స్టేషన్ కు నాలుగు గోడల మధ్యలో ఉండే మహిళలు గడప దాటి వస్తున్నారు అంటే వారి యొక్క బాధని అర్థం చేసుకుని వారికి న్యాయం జరిగేలాగా ప్రతి ఒక్క అధికారి సహృదయంతో వారి



బాధను గమనించి వారితో మాట్లాడి వారి యొక్క సమస్యను పరిష్కరించేలాగా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలని వచ్చిన ప్రతి సమస్యను రిసెప్షన్ సెంటర్ నందు నమోదు పరిచి రసీదును అందజేయాలని,
కేసులు దర్యాప్తులలో అలసత్వం వహించరాదని అధికారులను హెచ్చరించిన జిల్లా ఎస్పీ మహిళా పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న బాధితులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యను తెలుసుకుని వెంటనే సదరు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశానికి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీస్ స్టేషన్ ప్రాంతంలో చదనం కొరకు మొక్కలు నాటాలని సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఆదేశాలు ఇచ్చిన జిల్లా ఎస్పీ

## మాచర్ల పట్టణ ప్రజల దాహార్తి తీర్చుతాం

**- ఏడాదిన్నరలోగా ప్రతి ఇంటికి నీటి కొళాయి**
**- అన్నా క్యాంటీన్ ద్వారా నాణ్యమైన భోజనం**
**- మాచర్లలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిస్తాం**
**-టిడిపి శ్రేణులు సంయమనం తో వ్యవహరించారు**
**- గత ప్రభుత్వ అక్రమాలపై ఫైల్లు కనిపించకపోతే కఠిన చర్యలు**
**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి**





జనసముద్రంన్యూస్, జూన్ 26,
పల్నాడు జిల్లా, మాచర్ల.
మాచర్ల నియోజకవర్గం లో చాలా ప్రాంతాల్లో ఇంట్లో అవసరాలకు త్రాగేందుకు నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆ పరిస్థితిని ప్రజలను కట్టికించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం మాచర్ల పట్టణంలోని అన్న క్యాంటీన్ తిరిగి పునరుద్ధరించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నరలోగా మాచర్ల నియోజకవర్గం లోని గ్రామాలకు మంచినీటి కొళాయిలను ఏర్పాటు చేస్తామన్నారు. వరికిపూడిశెల, జెర్రీ వాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించి త్వరితగతిన సాగు, తాగునీరు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మాచర్లను ఆధునికరిస్తామన్నారు. పేదలకు తక్కువ ధరకు నాణ్యమైన భోజనాన్ని అందించే అన్న క్యాంటీన్లను గత పాలకులు అటకెక్కించారని ఎన్డీఏ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించి పేదలకు ఉచిత నాణ్యమైన ఆహారాన్ని అందిస్తామన్నారు. ప్రభుత్వ విధానం వచ్చేవరకు మాచర్ల పట్టణానికి చెందిన ఆర్య వైశు ్యలు అన్న క్యాంటీన్ నడపడానికి ముందుకు రావడం హర్షనీయమన్నారు. గత పాలకులు ఇప్పటికీ తమ బుద్ధులు మార్చుకోలేదని టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా చేస్తూ దాడులు చేస్తున్నారని టిడిపి కార్యకర్తలు, నాయకులపై ఈగ వాలిన సహించేది లేదని అందుకు పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసు వ్యవస్థలో కొంతమంది ఇంకా తమ ప్రవర్తన మార్చుకోలేదని టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ ఉన్నారని పద్ధతులు మార్చుకోకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనని అన్నారు.
కార్యకర్తలు, నాయకులు సంయమనం పాటించాలని దీర్ఘకాలికంగా టిడిపి ప్రభుత్వం కొనసాగాలంటే గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం చేస్తానని బ్రహ్మారెడ్డి హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడిన గత ప్రభుత్వం తాలూకా ఫైళ్లను కనిపించకుండా చేసిన కనిపించలేదు అంటూ సమాధానాలుతెలిపినా సర్వీసు నుండి తొలగించాల్సి వస్తుందని హెచ్చరించారు. అభివృద్ధి జరిగినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని, బస్సు యాత్రలు చేయటం ద్వారా సామాజిక న్యాయం జరగదని, అభివృద్ధి ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమర దుర్గారావు, వజ్రం నాయక్ , కౌన్సిలర్ మదర్ సాహెబ్ యల్లమంద, అనిల్, సురేష్, పుల్లారావు, అనంతరాములు, మొహిద్దిన్ భాష పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత మహిళలకు వన్ స్టాప్ సెంటర్ లో మెరుగైన సహాయం అందించాలి: జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి





జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 26
ఏలూరు, జూన్, 26 : బాధిత మహిళలకు బాధిత మహిళల సహాయం కోసం ఏర్పాటుచేసిన వన్ స్టాప్ సెంటర్ లో మెరుగైన సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని 'దిశ వన్ స్టాప్ సెంటర్" ను బుధవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి, బాధిత మహిళలు, పిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, తదితర బాధితమహిళలకు ఆశ్రయం కల్పించి, వారి సమస్య పరిష్కారంఅయ్యేంత వరకు సహాయం అందించడం వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది బాధ్యత అన్నారు.
బాధిత మహిళలు, పిల్లలకు వారి సమస్యలను గుర్తించి, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, అవసరమైతే ఎఫ్.ఐ. ఆర్., నమోదు చేసి వారికి సత్వర న్యాయం అందించే దిశగా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది కృషి చేయాలన్నారు. వన్ స్టాప్ సెంటర్ ను పరిశీలించి, అక్కడ వసతి పొందుతున్న ఏలూరు కు చెందిన మహిళ, ద్వారకా తిరుమల మండలానికి చెందిన బాలిక వివరాలను అడిగి తెలుసుకుని, వారి సమస్య సత్వరమే పరిష్కారం జరిగేలా చూడాలని, వారికి, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ అందించి వారి కుటుంబాలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ద్వారకా తిరుమల మండలానికి చెందిన బాలికకు సంబంధించి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ అందించి, ఆ బాలిక ఆసక్తి ఉన్న చోట విద్య అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు కు చెందిన మహిళ, బిడ్డతో సహా ఉండడంతో సిబ్బంది వివరాలు అడగగా, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన బిడ్డతో బిక్షాటన చేస్తుందని సిబ్బంది తెలియజేశారు . సంబంధిత మహిళ కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ అందించి, కుట్టు వంటి స్వయం ఉపాధి అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వన్ స్టాప్ సెంటర్ కు వచ్చిన బాధిత మహిళలు, పిల్లలకు సిబ్బంది సరైన మార్గదర్శకం చేయాలన్నారు. అనంతరం కేంద్రం రిజిస్టర్ లను పరిశీలించి, సిబ్బందివివరాలనుఅడిగితెలుసుకున్నారు. ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ సిహెచ్. నిర్మల, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అగ్నాస్ విజయ, మెడికల్ కాలేజీ ఈ ఈ రాజశేఖర్, ప్రభృతులు పాల్గొన్నారు.
అనంతరం జేవియర్ నగర్ లోని ఉద్యోగినుల వసతి గృహాన్ని సందర్శించి అక్కడ మహిళలకు అందితున్న సేవలను పరిశీలించారు .

## మాదక ద్రవ్యాల బారిన పడిన యువతజీ వితాల నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు

జనసముద్రం న్యూస్ వనపర్తి జూన్ 26.
ప్రపంచ మాదకద్రవ్యాలు అక్రమ రవాణా దినోత్సవాన్ని పోలీస్ జిల్లా సంక్షేమ దాఖలు సంయుక్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన భారీ ర్యాలీలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, జిల్లా అదనపు లోకల్ బాడీస్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా జడ్పీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ యువత మారక ద్రవ్యాల ను ఒకసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వలన బానిస అయిపోయినా నని అనుకొని మొదటిసారి వాడుతున్నారు ఆ ఒక్క సారీ చేసిన మొదటి తప్పు కే యువత కాల క్రమేణ బానిసలై తన జీవితంతో పాటు తనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు చిద్రం అయిపోతాయని పేర్కొన్నారు. అందుకే యువత ఒక్క సారి కూడా సిగరెట్. గుట్కా. పాన్ మసాలా, గంజాయి వంటి వంటి వాటికి జోలికి పోవద్దని పిలుపునిచ్చారు యువత గొప్ప కళలు కానీ వాటి సహకారాన్ని పాటు పడాలని కోరారు.



# జులై 1 న చలో రవీంద్ర భారతి లంబాడ హక్కుల పోరాట సమితి

జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :26 జూలై 1న రవీంద్ర భారతిలో నిర్వహించే గోర్ బంజారా జాతీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని దేవరకొండ లో విలేఖరి సమావేశం లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తేజవత్ బెల్లయ్య నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు.



గిరిజన హక్కుల కోసం ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో అనేక డిమాండ్లు సాధించాం .రేపు జరగబోయే జాతీయ సమ్మేళ నంలో గోర్ బోలిని రాజ్యాంగంలోని 8 షెడ్డులో చేర్చాలనే డిమాండ్ తో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నాం,

ఈ గోర్ బంజారా సమ్మేళన్ కు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు, రాష్ట్ర మంత్రులు, గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద ఎత్తునపాల్గొనివిజయవంతంచేయాలనికోరుతున్నాం .ఈ కార్యక్రమంలో నేరుడుగుమ్మ ఎంపీపీ వంకునవత్ బిక్కు నాయక్, మాజి వైస్ ఎంపీపీ పాపా నాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి జాతీయా ఉపా అధ్యక్షుడు కేతావత్ నాగేశ్వర్ నాయక్, రాష్ట నాయకులు ముడవత్ లాక్పతి నాయక్, రాష్ట కార్యదర్శి పాండు నాయక్,మజ్జి ఎంపీపీ సూక్కో నాయక్, రాష్ట ఉప అధ్యక్షుడు శక్రు నాయక్, బంజారా సేవ సంఘం అధ్యక్షుడు కొర్ర పాండు నాయక్ , లంబాడ స్టూడెంట్ ఆర్గనైజర్ రాష్ట ఉపాధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్, బంజారా సేవ సంఘం జిల్లా నాయకులూ నారాయణ నాయక్,శంకర్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నియోజకవర్గ కన్వీనర్ రమేశ నాయక్, భీముడు నాయక్,జిల్లా నాయకులూ రమ్మి నాయక్,కొర్ర రమేశ్ నాయక్, మాజీ సర్పంచ్ రవి , లోక నాయక్ నాయక్, ఎల్ హెచ్ పీ ఎస్ నాయకులు , రమేశ్ నాయుక్, జగన్ నాయక్, రాము నాయక్, శంకర్ నాయక్, సుభాస్ నాయక్,లచిరాం నాయక్,భిక్షపతి నాయక్, నవీన్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నూతన డీజీపీ ని కలిసిన ముప్పాళ్ళ నాగేశ్వరరావు

జనసముద్రంన్యూస్, జూన్ 26, అమరావతి.

ఆంధ్రప్రదేశ్ డీజీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ద్వారక తిరుమల రావు ని బుధవారం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు , మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్న తిరుత్తయ్య డీజీపీ కార్యాలయం లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక సమర్థవంతమైన అధికారికి డీజీపీ బాధ్యతలు ఇవ్వడం హర్షనీయం అన్నారు. రాష్ట్ర పురోభివృద్ధికి శాంతిభద్రతలు కాపాడటం ఎంతో కీలకం అని, ద్వారకా తిరుమలరావు తన విధి నిర్వహణలో పూర్తిగా విజయవంతం కాగలరు



అని పేర్కొన్నారు.

# జనసముద్రం న్యూస్ కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు



పడకేసిన పారిశుధ్యం..



పల్లె సతీష్ జనసముద్రం ప్రతినిధి

హుజురాబాద్ జూన్ 26:

హుజురాబాద్ మండలంలోని వరంగల్ రోడ్ లోనీ ఏడో వార్డులో గత రెండు రోజుల క్రితం ప్రచురించిన పడకేసిన పారిశుద్ధం శీర్షికకు స్పందించిన మున్సిపల్ కమిషనర్.. గత పది రోజులుగా మున్సిపల్ పరిధిలోని వరంగల్ రోడ్డులోనీ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నది.. దానివలన మురికి కాల్వ నుండి డ్రైనేజీ పోకుండా వాసన వెదజల్లుతూ పడకేసిన పారిశుద్ధం శీర్షిక లో కమిషనర్ గారి దృష్టికి వెళ్ళింది.. దానిలో భాగంగానే బుధవారం రోజు మున్సిపల్ సిబ్బంది జెసిబి సహాయంతో డ్రైనేజీని క్లీన్ చేశారు.

# ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిగా మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు







జనసముద్రం న్యూస్

ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 26

పాత కౌన్సిల్ హాల్లో పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్తో జరిగిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

నగరంలో శానిటేషన్ పరిస్థితి చాలా అధ్వానంగా ఉందన్నారు.

సూపర్వైజర్ల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు.శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగరమంతా ఆకస్మిక పర్యటనలు చేస్తానన్నారు.

శానిటేషన్ పనులు సక్రమంగా చెరగటం లేదని ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదన్నారు.

సిబ్బంది ఉన్నప్పటికీ వారిపై పర్యవేక్షణ కరువైందని అందుకు కారణాలు ఏంటో తనకు తెలుసు అన్నారు.

సూపర్వైజర్లు త్వరలో పద్ధతి మార్చుకొని శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని లేనిపక్షంలో తగు చర్యలు తప్పవని శాసనసభ్యులు శ్రీ చంటి అన్నారు.మొదటిసారిగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి విచ్చేసిన శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ గారిని మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ,కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,ఎంహెచ్ఓ డాక్టర్ మాలతి, సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సెక్రటరీ దివ్య కుమారి,ఎం ఈ ఇంచార్జ్ కొండలరావు, డిఈలు, ఏఈలు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రిలు, సచివాలయ సెక్రటరీలు,పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు...

# భువనగిరిలో ఓవైసీ దిష్టిబొమ్మ దహనం

యాదాద్రి భువనగిరి జిల్లా

జూన్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ దిష్టిబొమ్మ దహనం చేశారు.బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరామ్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి బట్టు క్రాంతి మాట్లాడుతూ పార్లమెంట్లో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తన ప్రమాణ స్వీకారం అనంతరం జై పాలస్తీనా అంటూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా నినాదాలు చేయడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని ధ్వజమెత్తారు.



ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను పరామర్శించిన కేటీఆర్



హైదరాబాద్ (జనసముద్రం న్యూస్):

సతీమణి మరణంతో విషాదంలో ఉన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. ఆల్వాల్ లోని ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం నివాసానికి చేరుకొని రూపదేవి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు .

కేటీఆర్ గారి వెంట కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు

# మునిసిపాలిటీల అభివృద్ధి పై అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ జూన్ 26

జిల్లాలోని మునిసిపాలిటీ ల అభివృద్ధికి అధికారులు నిబద్ధతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి మునిసిపాలిటీ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మునిసిపాలిటీ లలో నిర్వహిస్తున్న సివిల్ పనులలో పూర్తయినవి, పెండింగ్ లో ఉన్నవి ఇంకా సాంక్షన్ అయి మొదలు కాని పనులపై అధికారులు నివేదికలు ఇవ్వాలని, ఇంటి పన్నుల వసూలులో వచ్చిన నిధులను మునిసిపాలిటీ లలో వినియోగంపై వాటి యొక్క స్థితిని, గృహ నిర్మాణానికిఅనుమతులపైఅధికారులుపకడ్బందీగా వ్యవహరించాలని,ఆయామున్సిపాలిటీల్లో నిధులు, ప్రభుత్వ గ్రాంట్లు, ఇత్యాది పథకాల ద్వారా అందుతున్న నిధుల వివరాలను, వాటిని ఏయే పనులకోసంవెచ్చిస్తున్నారన్నదిఅడిగితెలుసుకున్నారు . మునిసిపాలిటీ శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మునిసిపల్ అధికారులు క్రింది



స్థాయి సిబ్బంది తో ఖచ్చితంగా రెండు రోజులకు ఒకసారి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, పనుల యొక్క స్థితిగతులపై ఫీల్డ్ సూపర్వైజర్స్ తో సమావేశాలను నిర్వహించి జరుగుతున్న పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షణ చేపట్టాలని, బయోమెట్రిక్ హాజరు పక్కాగా నిర్వహించాలని, మునిసిపాలిటీ లోని అన్ని విభాగాల అధికారులు సమయపాలన పాటించి ప్రజలకుఅందుబాటులో ఉండాలని,క్రమశిక్షణగాపనిచేయాలనిఅధికారుల ను ఆదేశించారు.

మునిసిపాలిటీ లలో డ్రింకింగ్ వాటర్, పారిశుద్ధ్య ,తదితరపనులలో నిర్లక్ష్యంగా వ్యవహారించారాదని, పట్టణాలలో ప్రజలు వివిధ అనుమతులకై మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి ఇవ్వాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో మునిసిపల్కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఈ.ఈలు, డి.ఈ లు ఆర్.ఐ లు,సానిటరీ ఇన్స్పెక్టర్లు,హెల్త్అసిస్టెంట్లుతదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరికి ప్రత్యేక బస్సులు

యాదాద్రి భువనగిరి జిల్లా

జూన్.26,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి లోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి రెండు ఎలక్ట్రిక్ మెట్రో ఎక్స్ప్రెస్ నాన్ ఏసి బస్సులను టీజీఎస్ ఆర్టీసీ నడపనుంది. బుధవారం నుండి ఈ బస్సులు అందుబాటులోకి వచ్చాయి.జేబీఎస్ నుంచి ఉదయం 7,8,2:50,3:50 గంటలకు బయలుదేరుతాయి స్వర్ణగిరి నుండి జేబీఎస్ కు మధ్యాహ్నం 12:10,1:10 రాత్రి 8,9 గంటలకు ఈ బస్సులు ఉంటాయి.జేబీఎస్ నుంచి రూ.100లు టికెట్ ధర నిర్ణయించారు.

# భూ నిర్వాసితుల ఆందోళన

జూన్26(జనసముద్రం న్యూస్ చింతపల్లి ):

డిండి రిజర్వాయర్ పథకంలో భాగంగా భూములు కూలిపోయిననిర్వాసితులకువెంటనే నష్టపరిహారం చెల్లించాలని బుధవారం చింతపల్లి మండలం పరిధిలోని కిష్టరాయిని పల్లి లోని గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు ఈదులడగండిలో నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ తో పాటు నష్టపరిహారం అందించాలని భూనిర్వాసితులు ఆందోళనకు దిగారు గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నష్టపరిహారాన్ని అందజేయాలి ఆందోళన చేస్తూ ధర్నాకు దిగారు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు ఇండ్లు కోల్పోయిన వారికి ఇప్పటివరకు తమకు రావాల్సిన ఇంటిపరిహారం ఇవ్వాలి అని ప్రస్తుత



ప్రభుత్వంన్యాయం చేయాలి అని ధర్నా చేపట్టారు




# వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు చోరీ





జూన్ 26 (జనసముద్రం న్యూస్ చింతపల్లి )

చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామ పరిధిలోని విరాట్ నగర్ కాలనీ వద్ద వృద్రురాలి మెడలోని గొలుసు లాక్కెల్లిన వైనంబుధవారం రోజు నాడు సాయంత్ర నాలుగు గంటల సమయం లో కుర్మేడు గ్రామానికి చెందిన గోరేటి బక్కమ్మ భర్త నరసింహ, వయసు 60 సంవత్సరాలు కుర్మేడు శివారులో వున్న విరాట్ నగర్ కాలనీ వద్ద గల తన పొలంలో వ్యవసాయ పనులు చూసుకొని తిరిగి తన ఇంటికి రావడం కొరకు నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవే ఎక్కి ఇంటికి వస్తుండగా, అదే సమయంలో విరాట్ నగర్ కాలనీ సమీపంలో ఇద్దరు వ్యక్తులు ఒక బైకు పైన ఆమె వద్దకు వచ్చి, ఇది ఏ ఊరు పెద్దమ్మ అని అడుగుతూ ఆమె మెడలో ఉన్న సుమారు నాలుగు తులాల బరువు గల బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోయినారు. ఈ విషయం గురించి వృద్రురాలు మరియు చుట్టుపక్కల వారు చరవాణి ద్వారా చింతపల్లి మండల పోలీస్ స్టేషన్ విషయాన్ని తెలియజేశారు వెంటనే స్పందించిన పోలీసులు సంఘన స్థలానికి చేరుకొని సంఘటన స్థలానికి చేరువలో ఉన్న ఇంటిలో ఉన్న సిసి ఫుటేజ్ పరిశీలించిన సీఐ ఎం నవీన్ కుమార్ ఎస్సై బియాదయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram